VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

7D2881

నంపుటి 18 నంచిక 233] విజయవాడ 28—11—1968 గురువారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
దినపత్రికకు	12 పైసలు ఆదివారం నంచిక	15 పైసలు
నంవత్సరానికి	రు. 44-00	రు 58-00
6 నెలలకు	రు 22-00	రు. 29-00
3 నెలలకు	రు 11-25	రు. 14-50
నెలకు	రు. 3-75	రు. 5-00

దుర్వినియోగం రెండు విధాలు!

హైదరాబాదు, నవంబరు 27

నిధుల దుర్వినియోగం రెండు రకాలని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు నేడు శాసనసభలో నిర్వచించారు. దుర్వినియోగం జరిగాక కొంతకాలానికి యే మహానుభావుడైనా ఆ దుర్వినియోగం జరిగిన డబ్బుని తిరిగి ఇచ్చివేస్తే అది 'తాత్కాలిక' దుర్వినియోగంక్రిందే వస్తుంది. అంతేకాని అది 'శాశ్వత' దుర్వినియోగంక్రిందకు మూతరందు అన్నారు శ్రీ రాజు.

ప్రభుత్వ భూస్వామ్య మనస్తత్వమే రాష్ట్రంలో అశాంతికి కారణం

శాసనసభలో కమ్యూనిస్టుపక్షనాయకులు శ్రీసి హెచ్. రాజేశ్వరరావు స్పష్టీకరణ

రబ్బరు అధిక ధరలు అరికట్టే ప్రభుత్వ చర్యలు

లోక్ సభలో కేంద్రమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 27

ముడిరబ్బరు ధరలలో అలుపోట్లు లేకుండా క్రమబద్ధం చేసేందుకు ప్రభుత్వ వాణిజ్యం ప్రవేశ పెట్టబడుతోంది.

శ్రీ వదోడియా, తదితరుల అవ్యవధి ప్రశ్నలకు సమాధానంగా నేడు లోక్‌సభలో డిప్యూటీ వాణిజ్య మంత్రి శ్రీ పవికుమార్ తెలియజేశారు. పెరిగిపోతున్న పైర్, ట్యూబుల ధరలను అరికట్టే సమస్యను పారిశ్రామిక అభివృద్ధి మంత్రిత్వశాఖ పరిశీలిస్తోందని ఆయన చెప్పారు. త్వరలోనే యీ సమస్యపై నిర్ణయం తీసుకోబడుతుందని కూడా ఆయన అన్నారు.

ప్రస్తుతం బజారులో వున్న ముడిరబ్బరు ధరలు విస్ఫుటంబడిన కనీస ధరల కంటే గణనీయంగా హెచ్చుగానే వున్నాయని మంత్రి అన్నారు. ప్రవాసమైన యీ ముడి వస్తువులను, ప్రత్యేకించి దిగుమతి చేసుకున్న నిలవలను సరఫరాచేసేందుకు ఒక ప్రభుత్వ ఏజెన్సీని నెలకొల్పాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని అన్నారు.

సప్లయిలను క్రమబద్ధం చేసేందుకు అవసర నిలవలను అట్టిపెట్టేందుకు ప్రభుత్వం ఆలోచిస్తోందని కూడా అన్నారు.

ఈ సంవత్సరం మొత్తం సహజరబ్బరు ఉత్పత్తి 74,000 టన్నులకంటే అదనంగా వుంటదనీ, కృత్రిమ రబ్బరు 20,000 టన్నులనీ చెప్పారు. అయితే 12 వేల టన్నులు సహజ రబ్బరు 3 వేల టన్నులు కృత్రిమ రబ్బరు కొరత వుంటుందని అన్నారు. అందుకుగాను ప్రభుత్వం 11 వేల టన్నుల రబ్బరుకు ఏర్పాటు చేసిందనిఅన్నారు.

ప్రణాళిక తయారీలో జాప్యంపట్ల రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 27

చతుర్థ ప్రణాళిక ముసాయిదాను పూర్తి చేయడంలో జాప్యం జరిగినందుకు నేటి రాజ్యసభలో శ్రీయుతులు భూపేష్‌గుప్తా, (కమ్యూనిస్టు), వంద్రశేఖర్ (కాం) తీవ్రంగా విమర్శించారు.

ప్రణాళికా దృక్పథ పత్రంతో సహా ప్రణాళికను గురించి చర్చించడానికి సభకు అవకాశ మివ్వాలని సభ్యులు డిమాండ్ చేశారు.

పరిస్థితి మెరుగుదలకు గవర్నర్ ప్రసంగంలో నిర్దిష్ట సూచనలు లేవని విమర్శ

హైద్రాబాద్, నవంబరు 27

"పాలకవర్గంలో భూస్వామ్య మనస్తత్వం నరనరాన జీర్ణించుకునివుంది. ఆ మనస్తత్వం దేశద్రోహకరంగా, అభివృద్ధికి పెద్ద అటంకంగా వుంది. ఈ ప్రభుత్వం పాలకవర్గ ప్రయోజనాలకే భూస్వాముల కొమ్ముకాస్తున్నది. అందుకు పోలీసులను సైతం వినియోగించుతున్నది. సామ్రాజ్యవాద, భూస్వామ్య పద్ధతులు పోలీసు శాఖలో తాండవిస్తున్నాయి. ఆ విధానాలు మారి ప్రజాస్వామ్య పద్ధతులు నెలకొనేటంతవరకు రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి మెరుగుపడదు" అని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు నేడు శాసన సభలో గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై మాట్లాడుతూ హెచ్చరించారు.

శాంతి భద్రతల పరిరక్షణ యంత్రాంగం లోని జబ్బులు ఏమిటి?

వాటిని సవరించటానికి తీసుకున్న చర్యలు ఏమిటి? అన్న విషయాలు నిర్దిష్టంగా గవర్నర్ ప్రసంగంలో పేర్కొని వుంటే హర్షించేవాళ్ళం అని ఆయన అన్నారు. అందుకు తగిన శాసనాలు చేసేవారం. సంఘ వ్యతిరేక శక్తులు తలెత్తాయని, వాటిని తమ ఉక్కు పాదాలక్రింద తొక్కివేస్తామన్న రీతిగానే ప్రభుత్వ విధానం వుందిగాని, ప్రజాతంత్ర పద్ధతులలో వాటిని పరిశీలించి, పోలీసుశాఖ సజీవంగా వుండేందుకు తగు సూచనలు గవర్నర్ ప్రసంగంలో లేకపోవటం దురదృష్టమని రాజేశ్వరరావు చెప్పారు.

రాజేశ్వరరావు ఇంకా ఇలా అన్నారు:

నేడు రాష్ట్రంలో కొన్ని దురదృష్టకరమైన, ఆవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నట్లు వింటున్నాం. చూస్తున్నాం. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనే చిత్తశుద్ధి వజ్రసంకల్పం. పాలక వర్గానికి వుండే ప్రతిపత్తితో పాటు ప్రజాతంత్ర శక్తులను కలుపుకుని వాటిని అణచివేయడానికి ఎటువంటి అవరోధం లేదు. అయితే ప్రజాస్వామ్య పద్ధతుంటే ఏమిటి? ఈ విషయాన్ని దార్శనికులైన వ్యక్తులు ఎవరూ యోచించడం లేదు.

సంఘంలో జరిగే ఆవాంఛనీయ సంఘటనను తమ పార్టీ ప్రయోజనాలకు ఉపయోగించుకొనేందుకు పాలకవర్గం యత్నిస్తున్నది. అందుకు పోలీసులను ఉపయోగిస్తున్నది. జాతీయ సంపదను దోచుకుంటూ పరాన్నజీవులుగా వుండున్న భూస్వామ్య వర్గాలపై ప్రశ్నించేవారు జరిపే ఉద్యమాలను అణచడానికి పోలీసులను వుపయోగిస్తున్నారు. పోలీసులు లంచాలు పుచ్చుకుని భూస్వాములకు సాయపడుతూ ఉద్రిక్తతను సృష్టిస్తున్నారు.

సామ్రాజ్య వాదుల ఫ్యూడల్ కాలంనాటి పోలీసుదోర్జనుకు, ప్రస్తుత ప్రజాస్వామ్యంలోని పోలీసు దోర్జనూ వున్నా లేదా ఏమిటి? ప్రజాస్వామ్య రక్షకులుగా ప్రజల హక్కులను కాపాడాలని యోచించే వ్యక్తి ఎవరూ పోలీసుశాఖలో లేరు. అవినీతి విషయంలో అన్ని శాఖలకు అగ్రగామిగా తయారయింది పోలీసుశాఖ. పోలీసుశాఖను ప్రజాస్వామ్య పద్ధతులలో సక్రమంగా నిర్వహించని పక్షంలో సంఘవ్యతిరేకశక్తులు తలెత్తుతూనే వుంటాయి.

ప్రజా సమస్యలను తీసుకుని ప్రజల మధ్య నిలచి ఉద్యమాలను నిర్మించే పార్టీ అయినా దమనకాండకు లొంగదనేదినత్యం. వ్యక్తిగత ప్రయోజనాల కొరకు భయోత్పాతాన్ని కలిగించే విధమైన దర్యలకు దిగినవారు ప్రజలకు దూరంగానే వుంటారు. ప్రజలు కేవలం ప్రేక్షకులుగా మాత్రమే వుంటారు.

జాతీయోద్యమం నాటినుండి అనేక ఉద్యమాల అనుభవాలను దృష్టిలోనికి తీసుకొని ఉద్రేకాలకు లోనై దర్యలకు పూనుకుంటే అది మహాఉద్యమం అవుతుందని భావిస్తే పొరపాటు. అది అనంధవం కూడాను.

ఉద్రిక్తతలను అసరాగా తీసుకుని, స్వప్రయోజనాల సాధనాంకై హోంమంత్రి పోలీసులకు అనుమతిస్తే పరిణామాలు తీవ్రతరమౌతాయి. భూస్వామ్య వర్గాలకు హోంమంత్రి పచ్చజెండా చూపెట్టబట్టి వారు కమ్యూనిస్టులను బందించి హింసించి పార్టీకి రాజీనామాలను యిప్పిస్తున్నారు. ఈ దర్యల వల్ల కొంతకాలం భయోత్పాతాన్ని మాత్రమే సృష్టించగలుగుతున్నారు.

ముఖ్యమంత్రి పాదయాత్ర ఏదో కన్నీటి తుడుపుగా జరిగింది. గాంధిగారి శాంతి, సత్యం, అహింస సిద్ధాంతాలను వాడవాడలా ప్రచారం చేయమని తమ పార్టీ కార్యకర్తలకు బోధించడానికి పాదయాత్ర జరిపానని ముఖ్య మంత్రి భావిస్తే అది పొరపాటే అవుతుంది. అత్మవంచనకూడాను.

భూస్వాములను అందగానిచ్చి కొందరు కమ్యూనిస్టులను నిర్బంధించి వారిచేత రోటి కాగితాలను కొట్టిస్తున్నారు. ఈ పాసిస్టు దర్యలను, దుండగీడు దర్యలను ఆపండి. మీరు నిజంగా చిత్తశుద్ధితో ప్రజాస్వామ్య పద్ధతులను అనుసరిస్తే, ప్రజాభిప్రాయాలను కేంద్రీకరిస్తే సంఘ వ్యతిరేక శక్తులు వేరుపడి పోతాయి.

పోలీసు విధానం మారకపోతే దానిని మార్చించేందుకు ఉద్యమాలు జయలుదేరుతాయి. వాటిలో మీవారినికూడా కలుపుకుని మేము భాగస్వాములవుతాం అని హెచ్చరించారు.

అంతకుముందు ఆంధ్ర తెలంగాణా సంబంధాలను గురించి మాట్లాడుతూ ఉభయ ప్రాంతాలలోని ప్రజలు భుజం భుజం కలిపి సమైక్యతతో ముందుకు సాగవలసినదశలో ఉభయప్రాంతాలలో విభేదాలు శాసనసభలలో భిన్న స్వరాలతో వ్యక్తంకావడం విచారకరం. తెలంగాణా అభివృద్ధికి కేటాయించిన నిధులను వ్యయపరచలేదు. ఉద్యోగుల విషయంలో నిబంధనలను అనుసరించటలో మంత్రులు, అధికారులు ఉల్లంఘించి తెలంగాణ ఉద్యోగులకు అన్యాయంచేశారు. తెలంగాణా ఆర్థిక విషయాలు. ఉద్యోగుల విషయమై ముఖ్యమంత్రి ఒక ప్రకటనచేస్తే రానున్న ఐదు సంవత్సరాలలో వాటిని అమలు జరుపుటకు, మెరుగు పరచటానికి దోహదం చేస్తుంది. మేము సహకరిస్తాం అని శ్రీ రాజేశ్వరరావు చెప్పారు.

శ్రీ కె. వేమారెడ్డి (కాంగ్రెస్) అంతకు ముందు మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు ఇంకా ఎక్కువ నిధులను కేటాయించి కొత్తవంగా కరువు నివారణ చెయ్యాలని,

(మిగతా 2 వ పేజీలో)

రాష్ట్రంలో సబ్ జైళ్ల అధ్వాన్న స్థితి

రాష్ట్ర శాసనసభలో అన్ని పక్షాల సభ్యులనిశిత విమర్శ

హైద్రాబాద్, నవంబరు 27

రాష్ట్రంలోని సబ్-జైళ్ళలో ఉన్న పరిస్థితులపై నేటి శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెసు సభ్యులతో సహా పలువురు సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

శ్రీ వెంకట నారాయణ ప్రశ్నకు, న్యాయశాఖ మంత్రి సమాధానమిస్తూ అత్యధిక జైళ్ళ భవనాలు 100 యేండ్ల క్రితం నిర్మించినవి అయినప్పటికీ, క్రొత్త భవనాల నిర్మాణంపై ఆంక్షి ఉన్న కారణంగా యేమీ చేయలేక పోయామని అన్నారు.

జైళ్ళలో ఖైదీలకు సరఫరా చేస్తున్న ఆహారంలో మంచి, చెడులను గురించి, పరిమాణాన్ని గురించి పలువురు సభ్యులను విమర్శించారు. జైళ్ళలో ఖైదీల రద్దీని గురించి కూడ మంత్రి దృష్టికి తెచ్చారు.

జైళ్ళను ఆధునికరణ చేయాలని శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (మార్క్సిస్టు) కోరారు.

జైళ్ళ నిర్వహణలో కాలం తీరిపోయి నిబంధనలను మార్చాలని శ్రీ ఆర్. మహానంద (డి. యఫ్) డిమాండు చేశారు.

జైళ్ళు అధ్వాన్న పరిస్థితిలో వున్న కారణంగా ఖైదీలకు అనేక కనీస అవసరాలు కూడ తీరడం లేదని శ్రీ జి. శివయ్య (కమ్యూనిస్టు) విమర్శించారు.

ఆంధ్ర జైళ్ళలో ఖైదీకి 200 బొన్సుల నియ్యం. వస్త్రాలు యిస్తుండగా. తెలంగాణాలో ప్రతి ఖైదీకి 240 బొన్సుల నియ్యం, మాంసం యిస్తున్నారని సభలో మంత్రి వెల్లడించగానే ఈ వ్యత్యాసాన్ని గురించి పలువురుసభ్యులు నిశితంగా విమర్శించారు.

ఆహార ప్రమాణాలలో ప్రాంతాలమధ్య సమానతను నెలకొల్పుతామని మంత్రి తెలిపారు.

తెలుగులో గజెట్ల ప్రచురణ సమస్య

జిల్లా గజెట్లను తెలుగులో ప్రచురించాలనే సమస్య రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని, ఆ విషయంపై కేంద్ర ప్రభుత్వంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నామని శ్రీ ఇంద్ర విశాల పిట్టి (యస్. యస్. పి.) ప్రశ్నకు సమాధానంగా రెవెన్యూ మంత్రి తెలిపారు.

జిల్లాలు, రాష్ట్రాన్ని గురించి ప్రజలు ఎక్కువగా తెలుసుకొనడానికి గజెట్లను తెలుగులో ప్రచురించాలని సభ్యులు డిమాండ్ చేశారు.

కేరళలో కేంద్ర న్యాయమంత్రి ప్రసంగాలు

లోక్‌సభలో ప్రధాని జవాబు

న్యూఢిల్లీ, నవంబరు 27

కేరళ ప్రజలను రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాల్సిందిగా తాను రేకెత్తించానన్నదన్న కేంద్ర న్యాయ మంత్రి శ్రీ గోవిందమీనన్ తిరస్కరించారని ప్రధాని నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీయుతులు వాసుదేవన్ నాయర్ మరి 9 మంది అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆమె ఈ విషయాన్ని వ్రాతమూలక సమాధానంలో పేర్కొన్నారు.

కటక్‌లో తిరిగి కర్ఫ్యూ

కటక్, నవంబరు 27

ముందు జాగ్రత్త కొరకు నేడు తిరిగి ఉదయం 10 గంటలకు మరి కర్ఫ్యూ విధించారు. కర్ఫ్యూ రేపు ఉదయం 7 గంటల వరకు ఉంటుంది.

ప్రస్తుతం పరిస్థితి అదుపులోవున్నదని అధికారులు తెలియచేశారు అయితే ఈరోజు ఉదయం బాలుబజారులో కొన్నిచోట్ల గృహదహనాలు జరిగాయి. ఇవికాక పట్టణంలో ఇంకా ఎటువంటి సంఘటనలు జరుగలేదని పోలీసులు తెలియచేశారు.

పాక్‌లో తిరిగి పోలీస్ విద్యార్థుల ఘర్షణలు

సియాల్‌కోట్‌లో సినిమాహాలు దగ్ధం

కరాచీ నవంబరు 27

భుట్టో విడుదలను డిమాండ్‌చేస్తూ పశ్చిమ పాకిస్తాన్ సియాల్‌కోటులో కోపోద్రిక్తులైన విద్యార్థులు నేడు ఒక సినిమా హాలును తగులబెట్టారు. గుజ్రాన్‌వాల్, సర్గోధాలలోకూడా నేడిలాంటి సంఘటనలే జరిగాయి. రావల్పిండిలోవిద్యార్థినులు ప్రదర్శనలో పాల్గొన్నారు. పోలీసుల విద్యార్థుల మధ్య పలుచోట్ల ఘర్షణలు జరిగాయి.

రావల్పిండిలో పోలీసులకు విద్యార్థులకు నడుమ ఘర్షణలు జరిగాయి. రావల్పిండి వర్శితలో ప్రదర్శనంగా విశ్వవిద్యాలయ విద్యార్థినులు నిరసన ప్రదర్శనలలో పాల్గొన్నారు.

ఈ నెల ప్రారంభంలో భుట్టోకు స్వాతంత్రం చెప్పలేగా విద్యార్థులపై పోలీసులు జరిపిన కాల్పులపై హైకోర్టు స్థాయిలో విచారణ జరిపి చాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

తిరిగి విద్యాసంస్థల మూసివేత

18 రోజులపాటు మూసివేసిన అనంతరం నేడే తిరిగి తెరువబడిన విద్యాసంస్థ లన్నింటిని తిరిగి మూసివేస్తూ అధికారులు నేడు ప్రకటించారు.

నేడు 3 వేలమంది విద్యార్థులు బ్రహ్మాండమైన ప్రదర్శనజరిపి విద్యార్థులపైన, రాజకీయ నాయకులపైన పెట్టిన కేసులన్నింటిని ఉపసంహరించాలిపశ్చవిద్యాలయఆర్డినెన్సును ఎత్తివేయాలి. పోలీసు నిరసాలనను ముగింపు చేయాలిఅని నినాదాలు చేస్తూ పట్టణ ముఖ్య వీధులగుండా నడిచారు.

ప్రదర్శన అనంతరం సభ జరిగింది. ఆ సభలో తమ డిమాండ్లను వెంటనే ఆమోదించాల్సిందిగా కోరుతూ తీర్మానించారు.

ఈనెల 29 లోగా తమ డిమాండ్లు అంగీకరించకపోతే విద్యార్థులు తిరిగి రోడ్లపైకి రావాల్సి ఉంటుందని ఒక తీర్మానంలో వాడ హెచ్చరించారు.

పోలీసుల దౌర్జన్యాల్ని ఖండిస్తూ వక్తలు ప్రసంగించారు.

అనంతరం పాఠశాలల విద్యార్థులు వీధులగుండా ప్రదర్శనలు జరిపి పోలీసులను హేళన చేస్తూ, అయూబ్ పోటోలను చించి పారవేశారు.

పెషావర్‌లో కూడా పోలీసులకు విద్యార్థులకు ఘర్షణలు జరిగాయి. అక్కడ విద్యాసంస్థల్ని మూసివేయబడ్డాయి.

పాకిస్తాన్ ప్రెస్సు అనే వత్తిక సంపాదకీయం వ్రాస్తూ 10 సంవత్సరాల క్రితం ఉన్నట్లు ప్రస్తుతం పాకిస్తాన్‌లో నిర్బంధములు లేవనీ, అప్పటిలాగే ఇప్పుడు మార్షల్‌లా ప్రయోగించటం మూలంగా ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని వ్యాఖ్యానించింది.

యల్. ఐ. సి. ఉద్యోగులకు ట్రేడ్‌యూనియన్ల మద్దతు

ఢిల్లీలో జరిగిన కార్మిక సంఘాల సదస్సు నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 26

అఖిలభారత ఇన్సూరెన్సు ఉద్యోగుల సంఘ విజ్ఞప్తి మేరకు డిసెంబరు 5 నుండి నిరవధిక సమ్మె కొనసాగించనున్న 40 వేలమంది జీవితభీమా ఉద్యోగుల డిమాండ్లపట్ల నేడిక్కడ జరిగిన ట్రేడ్‌యూనియన్ సదస్సు సంఘీభావం వ్యక్తం చేసింది.

ఈ సదస్సుకు పార్లమెంటు సభ్యులు శ్రీ దేవేన్ సేన్ అధ్యక్షత వహించారు.

ఈ సదస్సులో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, హింద్ మజ్దూర్ సభ, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, హింద్‌మజ్దూర్ పంచాయత్, భారత్ మజ్దూర్ సంఘ్, అఖిల భారత బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, తంతి - తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య, అఖిల భారత రైల్వే మెన్సు ఫెడరేషన్, అఖిల భారత న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల ఫెడరేషన్, భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య, కేంద్ర ప్రభుత్వోద్యోగుల కాన్ఫెడరేషన్, తదితర స్థానిక మధ్యతరగతి ఉద్యోగుల, ఇంజనీర్ల హోటల్ కార్మికుల ఉపాధ్యాయుల ట్రేడ్‌యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగుల డిమాండ్లను బలపరుస్తూనే, వారికి క్రియాశీలమైన సహాయ సహకారాలను అందజేసేందుకు సంసిద్ధతతెలుపుతూ సదస్సు ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

ఇజ్రాయిల్‌తో వాణిజ్యం

లోక్‌సభలో జనసంఘ్ కాంగ్రెస్ సభ్యుల ముచ్చట

న్యూఢిల్లీ, నవంబరు 26

ఇజ్రాయిల్‌తో భారత వాణిజ్య సంబంధాలను మరింత ఎందుకు పెంచుకోకూడదని నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో జనసంఘ్ సభ్యుడు శ్రీ కె. ఎల్. గుప్తా అడిగారు.

అందుకు రాజకీయమైన ప్రతిబంధకాలేమైనా ఉన్నాయా అని ఆయన అడిగారు. ఒక కాంగ్రెస్ సభ్యుడు కూడా ఈ విషయమై అడిగారు.

వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ సమాధానం చెప్పుతూ ఇజ్రాయిల్‌తో వాణిజ్య సంబంధాలు పెంచుకోవడంపై ఎట్టి అవరోధాలు లేవన్నారు.

ప్రదేశ్ సమ్యానిస్టు సమితి చర్చలు ప్రారంభం

హైద్రాబాద్, నవంబరు 27

ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం నేడుదయం పార్టీ కార్యాలయంలో ప్రారంభమయింది.

సమావేశ కార్యక్రమ నిర్వహణకు శ్రీయుతులు డాక్టర్ సి. హెచ్. వెంకటరామారావు, పరుచూరి రామకోటయ్య, మందపాటి నాగిరెడ్డిగార్లతో అధ్యక్షవర్గాన్ని కౌన్సిల్ ఎన్నుకున్నది.

చెరకుధర

ప్రభుత్వ నిర్ణయాన్ని కేంద్రం ద్వారా అమలుకు యత్నం

శాసనసభలో చర్చకు జవాబిస్తూ ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, నవంబరు 27

"ప్రభుత్వం నిర్ణయించిన చెరకు ధర టన్నుకి 100 రూపాయలను ప్రైవేటు ఫ్యాక్టరీలు అమలు జరపక పోవటంలో సమంజసంలేదు. దాన్ని అమలు జరిపేటట్లు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రయత్నించగలమని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డిప్రకటించారు

ప్రభుత్వం నిర్ణయించిన చెరకుధర టన్నుకి రు 100 సహకార మిల్లులు అంగీకరించి అమలుజరుపుతుండగా ప్రైవేటు ఫ్యాక్టరీల యజమానులు అమలు జరపక పోవడంలో సమంజసం లేదని, రాష్ట్ర ప్రభుత్వానికి చర్యలు తీసుకొనే అధికారంలేదని, వారి తీరూ కావచ్చునని కేంద్ర ప్రభుత్వం ద్వారా తగు చర్యలు తీసుకొనేలాగ ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

రాష్ట్రంలో చెరకు విషయంలో ఏర్పడ్డ సంక్షోభం సమస్యపై నేడు శాసనసభలో గంటపాటు జరిగింది చర్చలో పాల్గొన్న సభ్యులంతా ప్రైవేటు ఫ్యాక్టరీల యజమానుల మొండి వైఖరిని నిరసించారు. ప్రభుత్వం

(మిగతా 2 వ పేజీలో)

హానికరమైన పరిపాలనా సంస్కరణల కమిషన్

రాజ్యసభలో కాంగ్రెసు సభ్యులతోసహా పలువురి విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 27

పరిపాలనా సంస్కరణల కమిషన్ పని చేస్తున్న తీరుపై నేటి రాజ్యసభలో కాంగ్రెసు సభ్యులతోసహా ప్రతిపక్ష సభ్యులు తీవ్ర విమర్శ చేశారు.

సంస్కరణల కమిషన్ తన నివేదికల ద్వారా చాలా హానిచేసిందని కమిషన్ పరిశీలనా అంశాలను పునర్నిర్ణయించాలని శ్రీ మోహన్ ధారియా (కాం) కోరారు.

మరొక కాంగ్రెసు సభ్యులు శ్రీ రాం నింహ్‌మిర్ధా ప్రసంగిస్తూ కమిషన్ రు. 50 లక్షల వ్యయంతో కూడుకొని ఎనికిమాలినదిగా ఉన్నదని అన్నారు.

ఈ కమిషన్ తతంగానికి స్వస్తి చెప్పడం మంచిదని ప్రభుత్వాన్ని శ్రీ ఎ. శి కుల కర్ణి కోరారు.

ప్రతి విషయంలోనూ, కమిషన్ తన నివేదిక లన్నింటిలోనూ ప్రైవేటు రంగం దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నదని అయన సమర్శించారు.

7 నివేదికల సమర్పణ

పరిపాలనా సంస్కరణల కమిషన్ యింతవరకు 7 నివేదికలు సమర్పించింది. గత నెలవరకు కమిషన్ రు. 50 లక్షలు వ్యయపరచింది. మరొక రు. 9 లక్షలు కావాలని కమిషన్ కోరింది హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ వి. సి. శుక్లా తెలిపారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతానికి కమిషన్ పనిపూర్తవుతుందని అయన అన్నారు. వారు డిమాండ్ చేసిన దానికన్నా ఎక్కువ కాలాన్ని కమిషన్ తన పనికి తీసుకున్నదని తెలిపారు.

దేశం ఎదుటనున్న సాంఘిక లక్ష్యాలను సాధించడానికి పరిపాలనకుతోడ్పడ దానికి కమిషన్ సిఫార్సులు చేయాలనేది ప్రభుత్వం, పార్లమెంటు ఉద్దేశం అని, ఐతే కమిషన్ తన సిఫార్సుల ద్వారా పెద్ద హాని కలుగజేసిందని శ్రీ మోహన్‌ధారియా విమర్శించారు.

సింహళ ప్రధానికి స్వాగతం

న్యూఢిల్లీ, నవంబరు 27

సింహళం ప్రధాని డడ్లీసేనానాయకే భారత దేశంలో 8 రోజులపాటు అధికార పర్యటన జరపడానికి నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చిన సందర్భంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఇతర కేంద్ర మంత్రులు హృదయ స్వాగతం చెప్పారు.

విమానాశ్రయంలో శ్రీమతి ఇందిరాగాంధీ ఆయనకు స్వాగతం చెబుతూ ఉభయ దేశాల సత్సంబంధాలను ప్రస్తావించారు.

రేపు మధ్యాహ్నం యిక్కడ భారత, సింహళం ప్రధానుల మధ్య చర్చలు ప్రారంభ మవుతాయి

సిద్ధంగా ఉన్నాయి

1969 విశాలాంధ్ర డైరీలు

పండుగలు, ఉత్సవాలు, ఆంధ్రప్రదేశ్, కేంద్ర ప్రభుత్వ సెలవులు, పోస్టల్ సమాచారం, దైనందిన జీవిత వ్యవహారాలకు సంబంధించిన సమాచారంతో

అందాలు చిందే డైరీలు

నాల్గు సైజుల్లో

టేబుల్‌డైరీ	రు. 3-00
డాలర్‌టైప్‌డైరీ	2-00
పాకెట్‌డైరీ	1-50
జనతాడైరీ	1-00

ఏజెంట్లకు కమీషన్ 20%

ఏ పైపు డైరీ కావలెనో ఆర్డరులో ఉదహరించవలెను.

అడ్వాన్సు 25% పంపవలెను

వివరాలకు:
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ - ఏలూరురోడ్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్ - సుల్తాన్ బజారు, హైద్రాబాద్

హంగరీ సాయంతో ఆంధ్రలో గాజు ఫ్యాక్టరీ

హైదరాబాదు, నవంబరు 27

హంగరీ సహాయంతో ఆంధ్రప్రదేశ్‌లో గాజు ఫ్యాక్టరీని నిర్మించే విషయమై, భారత రూక విలువ తగ్గింపు దృష్ట్యా, సహకార వివరాలను గూర్చి తిరిగి ఇటీవల బుడాపెస్టులో చర్చలు ముగిసాయి. బుడాపెస్టులో రెండు వారాలపాటు గడిపి చర్చలు ముగించుకుని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సుశీల్‌కుమార్ ఈనెల 24వ తేదీన హైదరాబాదుకు తిరిగివచ్చారు.

ఈ పర్యటనలో శ్రీ కుమార్‌తో బాటు అపోనియేషెడ్ గ్లాస్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ డి. ఆర్. ఆర్. రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సంస్థ వారు పారిశ్రామికాభివృద్ధి సంస్థ కలసిసమానపెట్టుబడితో గాజు ఫ్యాక్టరీని నిర్మిస్తారు.

రూపాయి విలువ తగ్గింపకత పూర్వం ఎవరు ఏవిధంగా ఎంత పెట్టుబడి పెట్టారు, ఎంత సహాయం కావాలి అన్న విషయాలు చర్చించి నిర్ణయింపబడ్డాయి. అయితే రూక విలువ తగ్గిన అనంతరం వాటిని చర్చించి నిర్ణయించాల్సి వచ్చింది.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి రు. 3½ కోట్లు ఖర్చవుతాయి. ఇందులో విదేశాలనుండి 1 కోటిరూపాయల వస్తువులు అవసరమౌతాయి.

ఈ ఫ్యాక్టరీ అన్ని రకాల గాజు ఉత్పత్తులను చేయగలదు.

1970 లో ఈ ఫ్యాక్టరీ పని ప్రారంభించగలదని అనుకుంటున్నారు.

శ్రీ సుశీల్ కుమార్ భారత్‌కు తిరిగివచ్చే ముందు వియన్నాలో కూడా పర్యటించారు. హంగరీ—రాష్ట్రంలో ప్రాజెక్టుకు విదేశీ సహాయం లభించగల అవకాశాల్ని గురించి అధ్యయనం చేసేందుకు ఆయన వియన్నాలో పర్యటించారు.

ఏ రాష్ట్రానికి చెందని గ్రామం!

హైద్రాబాద్, నవంబరు 27

చిత్తూరుజిల్లాలో వున్నదని ఊహించబడుతున్న కొండమనయూనిపాలెం పరిస్థితి త్రిశంకు స్వర్గంగా వున్నది. ఎందుకంటే ఈ గ్రామం మద్రాసు, ఆంధ్ర రాష్ట్రాల పరిపాలనలో లేదు.

ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాల 1959 సరిహద్దు చట్ట ప్రకారం ఈ గ్రామం ఏ రాష్ట్రానికి చెందనందువలన త్రిశంకు స్వర్గంగా వుండవలసి వచ్చింది.

ఇరువురిలో ఈ గ్రామ ప్రజలకు ఏట వంటి పన్నులబాధ లేకుండా పోయింది.

మొదట ఇద్దరు సర్వే మెంబర్ల విషయమై, ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాల మధ్య వివాదం ఏర్పాటిందని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యకు, రెవిన్యూమంత్రి శ్రీ వి. వి. రాజు తెలియజేశారు. అందుమీదట చిత్తూరుజిల్లా కలెక్టర్ ఆ ఇద్దరుమెంబర్ల నుంచి తరచు అర్యాట్ జిల్లాకు బదిలీచేస్తూ, ఈ గ్రామాన్ని మద్రాసు రాష్ట్రంలో చేర్చబంద్వారా ఈ వివాదం పరిష్కారం అయిందనీ శ్రీ రాజు అన్నారు

కాని తరువాత ఆర్యాట్‌జిల్లా రెవిన్యూ అధికారులకు కిస్తు చెల్లించేందుకు గ్రామస్తులు నిరాకరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికే కిస్తు చెల్లిస్తామని గ్రామస్తులు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ రికార్డుప్రకారం ఈగ్రామం మద్రాసు రాష్ట్రంలో వున్నందువలన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈగ్రామాలలో ఏటువంటి పన్నులు వసూలు చేయలేదు.

వివాదం కేవలం రెండు మెంబర్లుగురించి కాక, మొత్తం గ్రామంగురించినది అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు. ఈ విషయమై చిత్తూరు జిల్లా కలెక్టర్‌ను రాసి కనుక్కుంటానని శ్రీ రాజు తెలియచేశారు.

3 లారీల బియ్యం పట్టివేత

చిత్తూరుజిల్లా నుండి దొంగరవాణాజరుగుతుండగా

హైదరాబాదు, నవంబరు 27

ఆంధ్ర నుండి మైసూరుకు దొంగరవాణా చేయబడుతున్న 3 లారీల బియ్యాన్ని చిత్తూరు జిల్లా పుంగనూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఈ నెల 19 వ తేదీ తెల్లవారుఝామున 3 గంటలకు పట్టుకున్నారు.

ఆ వీరక్లో లారీ డ్రైవర్లు ఇతరులు లారీలను వదలివేసి పారిపోయారు.

ఈ ఘటన కాలాగుర్తి రోడ్డుపై జరిగింది. బియ్యంతోసహా లారీలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ స్వాధీనపర్చుకున్నారు.

రు. 32 వేల విలువైన ఆహారధాన్యాల పట్టివేత

గత వారాంతంలో నిజామాబాదు జిల్లా ఆర్మూర్‌లో జరిగిన దాడులలో 32 వేల రూపాయల విలువైన ఆహారధాన్యాలు పట్టుబడ్డాయి. 26 గురు దొంగరవాణాదారులు 94 మంది ఇతరులు నిర్బంధింపబడ్డారు. ఈ విషయాన్ని నిజామాబాదు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. గురునాథ్‌రావు తెలిపారు.

ఒరిస్సాను ఆహార ధాన్యాలు దొంగరవాణా చేస్తున్న 28 మందికి శిక్షలు విధించబడినాయి.

లక్నో విద్యార్థులకు - పోలీసులకు ఘర్షణ

90 మందికి గాయాలు

లక్నో, నవంబరు 26

గవర్నరుకు కోర్కెల పత్రాన్ని ఇచ్చేందుకు వెళుతున్న లక్నో యూనివర్సిటీ విద్యార్థులకు, పోలీసులకు నేడు జరిగిన ఘర్షణలో 30 మంది విద్యార్థులకు, 60 మంది పోలీసులకు గాయాలు తగిలాయి.

ఈరోజు గవర్నర్‌కు కోర్కెల పత్రాన్ని ఇవ్వాలని విన్న విద్యార్థులు నిశ్చయించి - గవర్నర్ ఇంటివైపు వెళుతుండగా పోలీసులు వారిని అడ్డగించారు. పోలీసులను త్రోసుకుని ముందుకు పోయేందుకు విద్యార్థులు ప్రయత్నించగా పోలీసులు లాఠీఛార్జి జరిపారు.

విద్యార్థులను ఉల్లంఘించారనే సాకుతో 24 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టుచేశారు. అరెస్టుచేసినవారిలో రాష్ట్ర విద్యార్థి. యువజన సదస్సు కన్వీనర్ శ్రీ డి. ఏ. బొరా కూడా వున్నారు.

ఈ రోజు పూర్తిగా కాలేజీలన్నీ మూసివేశారు. రేపు కూడా సమ్మె జరపాలని విద్యార్థులు నిశ్చయించారు. ఆందోళన జరుపుతున్న పెక్కండరీ స్కూళ్ళ ఉపాధ్యాయుల అరెస్టుకు నిరసనగా విద్యార్థులు ఈరోజు సమ్మె చేశారు.

72 మంది ఉపాధ్యాయుల అరెస్టు

కొఠారి కమిషన్ సిఫార్సులను అమలు పర్చాలని, ఆందోళన జరుపుతున్న పెక్కండరీ పాఠశాలల ఉపాధ్యాయులను మరొక 72 మందిని నేడు పోలీసులు అరెస్టు చేశారు.

నిన్న 90 మంది ఉపాధ్యాయులను అరెస్టు చేశారు.

వచ్చిన ఉత్తర ప్రదేశ్‌లోని పదిజిల్లాల నుండివచ్చిన 400 మంది ఉపాధ్యాయులు నేడు రాష్ట్ర శాసనమండలిముందు ప్రదర్శన జరిపారు. ప్రదర్శన జరిపిన వారందరినీ మొదట అరెస్టుచేసి తరువాత 72 మంది మినహా మిగతా వారిని వదలివేశారు.

కాలేజీ ఉపాధ్యాయులనిరశన

యూనివర్సిటీగ్రాంట్సు కమిషన్ సిఫార్సులను వక్రమంగా అమలు పర్చాలని కోరుతూ డిగ్రీ కాలేజి ఉపాధ్యాయులు జట్లవారీ నిరాహార దీక్షను ప్రారంభించారు.

కేంద్రంతో సమానంగా కరువు భత్యం ఇవ్వాలనికూడా వీరు కోరుతున్నారు.

గుంటూరు ఇన్కమ్ సర్వసభ్య సమావేశం

గుంటూరు, నవంబరు 27

గుంటూరు ఇన్కమ్ సర్వసభ్య సమావేశం ఈ నెల 23 వ తేదీన సాయంత్రం స్థానిక ఇన్కమ్ కార్యాలయ ఆవరణలో జరిగింది.

కుమారి జి. ప్రభావతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజమండ్రిలో జరగబోయే ప్రదేశ్ ఇన్కమ్ 6 వ మహాసభకు 48 మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు. మరో ఏడుగురికి స్థానాలు కేటాయించారు, గుంటూరు ఇన్కమ్ శాఖ వారిక మహాసభకు వచ్చే జనవరి 5 వ తేదీన జరిపాలని నిర్ణయించారు.

పేదలకు 3 లక్షల యకరాల భూమి

హైద్రాబాద్, నవంబరు 27

వ్యవసాయ యోగ్యమైన 3.05 లక్షల యకరాల పోరంబోకు భూమిని గత 10 మాసాలలో పేదలకు పంచడం జరిగిందనీ రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజు తెలియచేశారు.

చెరకుధర

(1 వ పేజీ తరువాయి)

నిర్ణయించిన కనీసధర అమలు జరిపించేలా చూడాలని కోరారు.

శ్రీ వి. భాస్కరరావు (కాం) తర్వాత ప్రారంభిస్తూ ఫ్యాక్టరీ యజమానుల వైఖరి దురదృష్టకరమన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మధ్యస్తంగా ప్రకటించిన రేటును అమోదించక పోవడం సాహసమేనన్నారు.

ఫ్యాక్టరీ యజమానుల మొండి వైఖరి

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. గోవిందరావు ప్రసంగిస్తూ యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించినందువల్ల వారికెలాంటి నష్టం రాదని అన్నారు.

రాష్ట్రంలోని 19 మండలాల ఫ్యాక్టరీలలో చాల కొద్దిమాత్రమే చెరకు ఆడడాన్ని ప్రారంభించాయి. ప్రైవేటు ఫ్యాక్టరీల మూత కారణంగా రోజుకు 16 వేల టన్నుల మండలాల ఉత్పత్తి నిలచిపోయింది. ఇందువల్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సుంకాల ద్వారావచ్చే ఆదాయంనుండి 6 లక్షల వరకు తగ్గిపోయింది. అనలు కేంద్రప్రభుత్వం నిర్ణయించిన చెరకు ధర రైతుకు గిట్టుబాటుగా లేదు, అందువల్లనే రాష్ట్రంలోని చెరకు ఉత్పత్తిదారులు ఉన్నారు. 125 యివ్వాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ యజమానుల మొండివైఖరి వల్ల ప్రభుత్వం నిర్ణయించిన రు 100 లకు ఉత్పత్తిదారులు అంగీకరించారు. ఆ ధరను సహకార మిల్లులు చెల్లిస్తుండగా వారికెందుకు నష్టాలొస్తాయని అయన ప్రశ్నించారు.

ఉన్నుకు రు 125 లు చెల్లిస్తేనే ఎకరాకు రు. 3750 లు రైతుకు వస్తాయి. రైతు ఎకరాకు పెట్టుబడి ఖర్చుక్రింద రు. 1500 నుంచి రు. 2 వేల వరకు ఉంటుంది. ఆ మిగతా దానిలో తరువరి సంవత్సరానికి పెట్టుబడి పెడతారు. కుటుంబానికి పోషణ సాగిస్తారా అని శ్రీ గోవిందరావు ప్రశ్నించారు.

మండలాల ధర తగ్గిపోయినట్లు యజమానులు చెపుతున్నారని, అది వాస్తవ విరుద్ధమని అయన అన్నారు. గత యేడాది టన్నుకు రు. 110లు చెల్లించిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ 2.81 లక్షల టన్నుల చెరకుఆడితే రు. 2.50 కోట్లు లాభం వచ్చింది. ఉయ్యూరు ఫ్యాక్టరీ 3.90 లక్షల టన్నుల చెరకును చాగల్లు ఫ్యాక్టరీ 2.50 లక్షల చెరకును, తణుకు ఫ్యాక్టరీ 2.81 లక్షల టన్నుల చెరకును ఆడించినదని అయన తెలిపారు.

కాబట్టి ఫ్యాక్టరీ యజమానులపై తక్షణం తగు చర్యలు గైకొని రైతులకు న్యాయం చేకూర్చవలసినదని అయన కోరారు.

శ్రీ వై. మార్కండేయరాయణమూర్తి (కాం) ప్రభుత్వ నిర్ణయాన్ని గౌరవించక యజమానులు అంగీకరించక పోవడం దురదృష్టకరమని, సహకార ప్రాతిపదికపై మిల్లులను జాతీయం చేయాలని అన్నారు.

శ్రీ టి. సత్యనారాయణ (డి. యస్.) రైతును నిర్లక్ష్యం చేయడం జరిగిందని, టన్నుకు రు. 110 లు యివ్వాలని అన్నారు.

శ్రీ పి. నరసారెడ్డి మాట్లాడుతూ మిల్లర్లు తమ స్వలాభాన్నే చూసుకుంటున్నారని అన్నారు.

శ్రీ కె. బుచ్చిరాయుడు. (యస్.యస్.పి.) గత సంవత్సరం రు. 110 లు చెల్లించిన వారికి ఈ యేడాది రు. 100 లు చెల్లించడానికి యిబ్బంది యేమిటని అన్నారు.

శ్రీయుతులు వెంకటేశ్వరరావు (డి.యస్) సోమేశ్వరరావు (కాం). ఆర్. సత్యనారాయణరాజు (మార్క్సిస్టు), జి. సుబ్బరామిరెడ్డి (కాం). జంగారెడ్డి (జనసంఘం). సి. వి. కె. రావు, వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) నేటి ఈ చర్చలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జవాబు

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చకు జవాబిస్తూ మండలాల పై కంట్రోలు పూర్తిగానో పీడించడంగానో లేదా పూర్తిగా తీసివేయడంగాని చేయాలని మన మంత్రులు లోలత కేంద్రానికి సూచించారు. అయితే కేంద్రం 70 శాతం మండలాల పై కంట్రోలును విధించి, 30 శాతం మండలాలపై కంట్రోలును తీసివేసిందని అన్నారు.

గత యేడాది టన్నుకు రు. 110 లు చెల్లించిన రావలసిన లాభాలకన్నా అధికంగానే లాభాలు వచ్చాయని తేలిపోయింది. రైతు ప్రతినిధులతోనూ, యజమానులతోనూ చర్చించిన తరువరి ఈ యేడాది రు. 100 లు నిర్ణయించబడింది. సహకార మిల్లులు చెల్లిస్తు

(మిగతా 6వ కాలంలో)

ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థుల దీనావస్థ

హైదరాబాద్, నవంబరు 26

'తగినంత పుష్టికరమైన ఆహారం లేకుండా మేధావులచేత జాతి నిర్మాణం సాధ్యంకాదు?'

'భారత దేశంలో సుమారు 20 శాతం ప్రజలు పుష్టికరమైన ఆహారం లేనందువల్ల ఏపని చెయ్యడానికి అనర్హులుగా వున్నారు. 75 శాతం కంటె ఎక్కువ మంది ప్రజలు పుష్టికరమైన ఆహారకొరతవల్ల వివిధ వ్యాధులతో బాధపడుతున్నారు' అని కేనడా నివాసుడు డా. ఒ. కె. ఫారిస్ ప్రపంచ ఆహార సంస్థ నివేదికలో తెలియజేశారు. కాని మన పాలక పార్టీకి ఈ సమస్యపై ఆలోచించా లనేదే పట్టలేదు. సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్ళలో వుండే విద్యార్థులు పుష్టికరమయిన ఆహారం లేకుండా బాధపడుతున్న వారిలో ఆద్యులు జీవనవ్యయ సూచిక విపరీతంగాపెరిగి పోయిన యీ దశలో సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్ళలో వుండే విద్యార్థులకు నెలకు రు. 20/- లు ఇవ్వడం హృదయవిదారకమైన అంశం. ఇదేకాకుండా ప్రభుత్వ సబ్సిడీ పొందుతున్న అనేక హాస్టళ్ళలో భోజనానికి, వసతికి, తదితర ఖర్చులకు కలిపి రు. 20 మాత్రమే ఖర్చు పెట్టడం జరుగుతోంది. తక్కువ ఆదాయాలు వచ్చే, సాంఘికంగా వెనుకబడివున్న సంక్షేమాలవల్ల ప్రభుత్వ పైఖరి యీవిధంగా వుంది. రోజుకు 70 గ్రాముల ప్రొటీన్లు అవసరం అయి వుండగా, వారికి 20 - 30 గ్రాముల ప్రొటీన్లు మాత్రమే అభిస్తున్నాయి.

ఆహార కొరతవల్ల దుష్ఫలితాలు

లోపభూయిష్టమైన ఆహారం యివ్వడం వల్ల విద్యార్థుల శారీరక, మానసిక శక్తులు దెబ్బతినిపోతున్నాయి. ఫలితంగా పరీక్షలో ఉత్తీర్ణులు కానివారి సంఖ్య 80 శాతం వరకు పెరిగిపోతోంది. ఈ హాస్టళ్ళలో వుండే వారిలో అత్యధిక సంఖ్యాక విద్యార్థులు పెద్యార్థులు తరగతులకు చెందిన వారే, చిరకాలంగా వీరి జీవితములు, తండ్రుల విపరీతమైన దోపిడీకి గురయ్యారు. ఇప్పుడు ప్రభుత్వ నిరంకుశ విధానాలక్రింద వీరు నలిగిపోతున్నారు.

వెనుకబడిన తరగతుల విద్యార్థుల బాధ వివిధ జిల్లాలలో హాస్టళ్ళలో వుండే విద్యార్థులకు గాలి. వెలుతురు లేని గుడిసెల్లో వసతి ఏర్పాటు చేశారు. కొన్ని బిల్డింగులు గుర్రాలశాలలుగా వున్నాయి. అవి రేపో మాపో కూలిపోయే స్థితిలో కూడా వున్నాయి

ఎక్కడా హాస్టళ్ళలో స్నానాల గదులు గాని, పాయిఖానాలు గాని లేవు. కొన్ని హాస్టళ్ళలో బహిరంగస్థలాలు ఏర్పాటు చెయ్యబడ్డాయి. అవికూడా కొంతమంది విద్యార్థులకు మాత్రమే వరిమితం చేయబడ్డాయి. సుమారు 150 నుండి 170 వరకు ఒకే హాస్టలులో వుండే హాస్టలర్లకు రెండే రెండు స్నానాల గదులు. రెండు పాయఖానాలు ఏర్పాటు చెయ్యబడ్డాయి. స్నానాల గదులకోసం, పాయిఖానా దొడ్ల కోసం విద్యార్థులు తమ విలువైన కాలాన్ని వినియోగించ వలసిరావడం ప్రభుత్వానికి బాధ కలిగించవలసిన లేదు. మలక్‌పేట హాస్టల్లో తగిన వసతి, నీళ్ళులేక విద్యార్థులు సంవత్సరం పొడవునా బాధ పడాల్సివచ్చింది. ఆ హాస్టలును ఒకసారి చూస్తే, మధ్యయుగాలనాటి దానిన సమాజ గాథలు గుర్తుకు వస్తాయి.

హైదరాబాదులో నీటి కొరతలేకపోయినా, మలక్‌పేట హాస్టల్లో విద్యార్థులు తాగేందుకు, స్నానంకుడుక్కునేందుకుకూడా చాలనివిధంగా నీటి ఏర్పాటు చేయబడింది. విద్యార్థులు భోజనాలు చేసిన తరువాత, చేతులను తమ తువ్వాళ్ళతోనూ, చేతి రుమాళ్ళతోనూ తుడుచుకోవల్సిందే.

విద్యార్థుల దైనందిన సమస్యలు చూసేందుకు వార్డెన్లను నియమించారు. కాని వారు హాస్టలుకు రానేరారు. విద్యార్థులకు ప్రతి నెలా హాస్టలు అకౌంట్లు చూపించాలి. కాని, వారు ఎప్పుడూ ఆ కౌంట్లు చూపించిన పాపాన పోలేదు. ఇంకా ప్రభుత్వ అధికార్లలో నిరంకుశత్వం, అధికార దౌర్జన్యం, అక్రిత పక్షపాతం మూర్తీభవించిపోయాయి.

పై సమస్యలను అధికార్లకు తెలియచేస్తూ మెమొరాండాలు యిస్తే, వాటిని చెత్తబుట్టలో పారేస్తారు, రాయబారం వెళ్ళిన విద్యార్థులను హాస్టలునుండి బయటకు పంపేస్తారు.

మన శ్రేయోరాజ్యంలో వెనకబడిన విద్యార్థులకు సంక్షేమ శాఖ క్రింద పైలాలు చేయడం చేయడంలేదు అనేదే సాంఘిక భద్రతా లేక సామాజిక యుద్ధమా అనేది లోచపడటంలేదు

పై కష్టాలన్నిటినీ మా నినమీరట, హైదరాబాద్ స్టూడెంట్సు యూనియన్, హైదరాబాద్ హాస్టళ్ళలో నివసించే వారందరినీ సమీకరించి, వారి కోర్కెలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళాలని నిర్ణయించింది. అధికారులు అప్పుడే ఉద్రిక్తులైన హాస్టలర్ల స్థితిని గుర్తించి, భోజనానికి యిచ్చే డబ్బును రు. 20/- నుండి రు. 30/-లకు పెంచారు. 11 కళాశాలల హాస్టళ్ళలోని విద్యార్థులకు మాత్రమే పైపెంపకం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్‌లో 325 హాస్టళ్ళు వుండగా, హైస్కూళ్ళకు చెందిన 314 హాస్టళ్ళలోని విద్యార్థుల భోజనరేట్లను పెంచేందుకు నిరాకరించి పైన పేర్కొన్న కొద్దిమందికి మాత్రమే పెంచారు. కళాశాల విద్యార్థులకంటె హైస్కూలు విద్యార్థులు తక్కువ ఆహారం తింటారని అర్థరహితమైన అంచనా వేశారు.

11 కళాశాలలకు చెందిన హాస్టళ్ళలోని భోజనం రేటును రు. 20 నుండి రు. 30 లకు పెంచినా, వారి భోజనాల్లో వార్డెన్లు ఎట్టిమార్పు తీసుకురాలేదు, విద్యార్థుల ఉపకార వేతనాల నుండి భోజన ఖర్చీలను తగ్గించరాదనీ, హాస్టళ్ళలో భోజనంచేసే విద్యార్థు లందరికీ భోజనానికి యిచ్చే డబ్బును పెంచాలనీ డిమాండు చేయడానికి ముందుకువస్తున్నారు.

ఉపకార వేతనాలనుండి కత్తిరింపులు

ఈ కొద్దిపాటి మొత్తం వారి రెండు పూటల భోజనానికి ఏమాత్రం చాలదు. లోపభూయిష్టమైన ఆహారం పెట్టడంవల్ల వారిలో పెరుగుదల, సహజశక్తులు కూడా నశించిపోతున్నాయి. అంతేకాదు, కేంద్రం-రాష్ట్రాలు యిచ్చే ఉపకార వేతనాల నుండి కళాశాల విద్యార్థులు తమ తిండికి అయిన ఖర్చులను తిరిగి చెల్లించాలి. అట్టి స్థితిలో వెనుకబడిన విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి ఏర్పాటు చేసినట్లు చెప్పుకోడంలో అర్థంలేదు

హాస్టళ్ళలో వసతి సౌకర్యాలు, భోజన ఏర్పాట్లకంటే అధ్వాన్నంగా వున్నాయి. వివిధ జిల్లాలలో హాస్టళ్ళలో వుండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడంలేదు. వారికి ఇవ్వవలసిన కనీస ఖర్చు కూడా ఇవ్వడంలేదు. ఇవన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళాలని నిర్ణయించింది.

(3 వ కాలం తరువాయి)

శ్రీ అజీజ్ పాషా

ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి

లూటుకుర్రు వ్యవసాయ కార్మిక సమ్మె

రాజోలు, నవంబరు 27

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకా లూటుకుర్రు గ్రామంలో నవంబరు 18 వ తేదీనుండి వ్యవసాయ కార్మికులు అధిక వేతనాలకై సమ్మెచేస్తున్నారు.

సమ్మెకుముందు వ్యవసాయ కార్మికులు సాగించిన రాజీ రామదారాలు గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ కశెట్టి వెంకటాచలం తిరస్కరించుటవల్ల గత్యంతరంలేక కూలీలు సమ్మె చేయవలసి వచ్చింది.

కోతల సమయంలో కనీస కూలి 5. 6 శేర్లు వుండాలని కూలీలు కోరుతున్నారు.

తాలూకాలోనూ, పరిసర గ్రామాలలోనూ యింతకంటె ఎక్కువ వరేటులేవు. కూలీల కోర్కె అత్యంత న్యాయసమ్మతమైనది. అయినా గ్రామంలో పరిస్థితులను రెచ్చగొట్టుటకు భూస్వాములు ఈసమ్మె పరిస్థితినిరెచ్చిపెట్టారు.

గ్రామంలో, పరిసర ప్రాంతంలోనూ, కులతత్వం రెచ్చగొట్టి కొందరువ్యవసాయకూలీలచే పనులు చేయించుటకు ప్రయత్నించుతున్నారు.

అయినా వ్యవసాయ కార్మికులు రెచ్చిపోకుండా అత్యంత శాంతి యుతంగానూ, క్రమశిక్షణతోనూ పట్టుదలతోనూ సమ్మె సాగించుతున్నారు.

కొందరు రైతులు కూలీల కోర్కె సబబైనదని అంగీకరించి 5-6 శేర్లు రేటు యిచ్చి పనులు చేయించుకుంటున్నారు.

సమ్మెను భగ్నం చేయుటకు గాను స్థానిక భూస్వాముల ప్రోత్సాహంతో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ వేతిపూడి గణపతిరావు తో సహా 6 గురుపై తప్పుడు కేసు బనాయించారు. స్థానిక వ్యవసాయ కార్మిక యువకుడు శ్రీ కలిగీత గంగులుని అరెస్టు చేశారు.

భూస్వాములు పోలీసులను గ్రామంలోకి దింపి ప్రజలను భయభ్రాంతులనుచేస్తున్నారు. పరిస్థితిని రెచ్చగొట్టుచున్నారు.

అమలాపురంలో

42 మంది పోస్టల్ ఉద్యోగుల సస్పెన్షన్

[విశాలాంధ్ర విలేకరి]

అమలాపురం, నవంబరు 26

సెప్టెంబర్ 19 సమ్మెలో పాల్గొన్నందుకు అమలాపురంలోని 42 మంది పోస్టల్ ఉద్యోగులకు కాకినాడ పోస్టల్ సూపరింటెండెంటు నిన్న సస్పెన్షన్ ఆర్డర్లను ఇచ్చారు.

ఇంతమందికి ఒక్కసారే సస్పెన్షన్ ఆర్డర్ ఇవ్వటంవలన ఉత్తరాల బట్వాడా, ఇతర కార్యక్రమాలకు తీవ్ర ఆంతరాయం కలిగింది. ఉద్యోగులను తొలగించినందువలన ఏర్పడిన ఖాళీలను పూర్తి చేసేందుకు కొత్తగా 8 మంది పోస్టుమెన్‌లను చేర్చుకున్నారు.

ఓవర్ టైంఅలవెన్సులు ఇచ్చిక్లర్క్‌లచేత పనిచేయిస్తున్నామని పోస్టుమాస్టర్ తెలియజేశారు.

మామూలుగా సమ్మెలో పాల్గొన్నవారిపట్ల ఉదార వైఖరి చూపుతామని ప్రభుత్వం ప్రకటించిన తరువాతకూడా, 60 మంది ఉద్యోగులపై కేసులు పెట్టటం జరిగిందని ఉద్యోగుల యూనియన్ ప్రతినిధి తెలియచేశారు. ప్రతిచోట సమ్మె జరిగినప్పటికీ అమలాపురం లాంటి కొన్నిచోట్ల మాత్రమే ఉద్యోగులను తొలగించటం, వారిపై కేసులు పెట్టటం జరిగిందని ఆ ప్రతినిధి వివరించారు. అమలాపురంలో సమ్మె శాంతియుతంగా, ఎటువంటి అలజడులు లేకుండా జరిగిందని పోస్టుమాస్టర్ తెలియచేశారు.

ప్రభుత్వ భూస్వామ్య మనస్తత్వం

(1 వ పేజీ తరువాయి)

నాల్గవ ప్రణాళికలో శ్రీశైలం, పోడంపాడు ప్రాజెక్టు కేటాయింపులకు చాలా అన్యాయం జరిగిందని. రాయలసీమ తెలంగాణా లాంటి వెనుకబడిన ప్రాంతం కనుక పల్లెలను అభివృద్ధి చెయ్యాలని కోరారు.

శ్రీ అచ్యుతరెడ్డి (కాంగ్రెసు) మాట్లాడుతూ జిల్లాల అభివృద్ధి పడాలని కేటాయించిన నిధులు, మంత్రులు లేదా వారి అనుయాయులు, మిత్రులువున్న ప్రాంతాలలో మాత్రమే ఖర్చుచేయటం జరుగుచున్నది. ఈ పద్ధతులను వెంటనే మానిపిల్లా మొత్తంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు అవసరాల ప్రాతిపదికపై కేటాయింపులు జరగాలన్నారు. నగరంలో మజ్లిస్ పార్టీ వారు మతతత్వ ప్రతిపాదికపై ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారని అన్నారు.

శ్రీ భీమిరెడ్డి నర్సింహారెడ్డి (మార్క్సిస్టు) గవర్నరు ప్రసంగంపైమాట్లాడుతూ కాంగ్రెస్ వారు రాజకీయ వివక్షతతో గూండాయిజాన్ని రేకెత్తిస్తున్నారని ముఖ్యంగా నల్గొండ, ఖమ్మం జిల్లాలలో కాంగ్రెసు గుండాలను పెంచి పోషించి ప్రజల శాంతియుత జీవనాన్ని భగ్నం చేస్తున్నారు. ఈ రాజకీయ వివక్షతతో ఈ సంవత్సరంలో 25 రాజకీయ హత్యలు చేయించింది కాంగ్రెస్ పార్టీ నాయకత్వం. అంతేకాక 4000 మంది అమాయక ప్రజలపై ఊరిలోవున్న భూస్వాములు చెప్పినట్లు చెయ్యలేదని పోలీసు కేసులుపెట్టి కోర్టు చుట్టూ తిప్పుతున్నారు. అంతేకాక దాదాపు 1000 మందిని, పోలీసులు, కాంగ్రెసు గూండాలు కలసి చిత్రహింసపాలు చేసారని అన్నారు.

సుమారుస్థాలనుమాత్రమేతయారుచేయగలిగిన నేటి విద్యావిధానాన్ని సత్వరమే మార్చాలని శ్రీ యం. ఆర్. అప్పారావు (కాంగ్రెస్) అన్నారు. శాస్త్రజ్ఞులకు ఎక్కువ ప్రోత్సాహమిచ్చి దేశాన్ని అభివృద్ధి పరచాలని అన్నారు.

తరువాత శ్రీ వి. సి. కేశవరావు ప్రసంగిస్తూ హరిజనులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పించాలని అన్నారు.

పేదరైతులు, హరిజనులు కష్టించి సాగులోకి తీసుకువచ్చిన బంజరు పొలాలను వారికి ఇవ్వాలని శ్రీ వై. వెంకటరావు డెమొక్రటిక్ (ఇండ్) అన్నారు. బంజరు భూములనువారికి ఇవ్వడంలో జాప్యాన్ని నివారించి సాగులోకితెచ్చిన వారికి మాత్రమే ఆ భూములను ఇవ్వాలని. రాజకీయ ధాతులను ఇవ్వరాదని అన్నారు.

శ్రీయుతులు కె. లక్ష్మీనర్సింహారావు వై. సూర్యనారాయణమూర్తి, కె. సోమేశ్వరరావు (అందరూ కాంగ్రెసు), బద్రి విఠల్ పిట్టి (యస్. యస్. పి), అన్నదాత మాధవరావు (జనసంఘ్) బెజవాడ పాపిరెడ్డి (సి. డి. ఏ) మరియు శ్రీ యస్. వెంకటేశంలు కూడ చర్చలో పాల్గొన్నారు. చర్చ రేపు కూడ కొనసాగుతుంది.

(3 వ కాలం తరువాయి)

న్నవి. ప్రైవేటు మిల్లులు చెల్లించక పోవడం వారి దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా కూడా మంచిది కాదని యజమానులకు చెప్పాను. అయినా వారు ఖాతరు చేయలేదు. వారిపై చర్యతీసుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదని వారి ధీమా కావచ్చునని అన్నారు.

ఇంత సహేతుకంగా అంచనా వేసినా వారికి నష్టం రాదు. మండలాల రు. 200 లకు అమ్మితే రు. 86.80 చెల్లించవచ్చు. రు. 250 లకు అమ్మితే రు. 100 లు చెల్లించవచ్చు. అంతకు పైగానే ధరలున్నాయని ముఖ్యమంత్రి అన్నారు.

యజమానులు గైకొన్న చర్యవల్ల రైతులకు రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాలకు నష్టమేగాక, జాతీయ ఉత్పత్తికి నష్టం వస్తుందన్నారు. లక్షలాది రైతులకు సంబంధించిన ఈ విషయం ఇలాగే ఉంటే కొంతకాలానికి సమస్యకూడా కావచ్చునని ముఖ్యమంత్రి చెప్పారు.

పరిస్థితులు వివరిస్తూ 23 వ తేదీన జరుపబోయే ప్రధానికి, ఉపప్రధానికి ఆహారమంత్రికి టెలిగ్రాం పంపానని చెబుతూ టెలిగ్రాం భాగాలను చదివి వినిపించారు.

రేపు మళ్ళీ మంత్రి ఢిల్లీ వెళుతున్నారని రైతులను వత్తిడి చేయకుండా ఉండడానికి అవసరమైతే చట్టం చేయడానికైనా వెనుదీయనన్

జీతాల స్కేళ్ళసవరణ పేరుతో కార్మికులకు అన్యాయం

ఎంతమాత్రం సహించబోమని ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కేంద్రకమిటీ స్పష్టీకరణ

గుంటూరు, నవంబరు 26

జీతాలస్కేళ్ళ సవరణ పేరుతో ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎంతమాత్రం అంగీకరించమని, ఆర్. టి. సి ఎంప్లాయీస్ యూనియన్ కేంద్రకమిటీ - కార్పొరేషన్‌కు స్పష్టంచేసింది.

ఆర్. టి. సి ఎంప్లాయీస్. యూనియన్ కేంద్ర కమిటీ సమావేశం ఇప్పుడు జరిగింది. సమావేశానికి శ్రీ మఖ్దూం మొహియుద్దీన్ అధ్యక్షత వహించారు.

సంస్థలో కనీసవేతనం రు. 130 లు గా నిర్ణయించి ఆ ప్రతిపాదికపై త్రైపాక్షిక కార్మికసమావేశాలలో నిర్ణయించిన సూత్రాల కనుగుణంగా వివిధ తరగతుల 'డిఫెరెన్షియల్స్' లెక్కలుగట్టి జీతాల స్కేళ్ళను మార్చాలన్న యూనియన్ డిమాండ్‌కు ఏ మాత్రం సామీప్యంలేని ఎద్దతిలో స్కేళ్ళల్లో ప్రాథమిక వేతనాన్ని ఏ మాత్రం పెంచకుండా, వార్షిక యింక్రిమెంట్లను మాత్రం కొంతమార్పుచేయటంమూలంగా కార్మికులకు కలిగే లాభం బహుస్వల్పమని. దాదాపు 20 సంవత్సరాల తర్వాత వేతన చట్టంలో మార్పు జరగాలని వాంఛిస్తున్న కార్మికుల భావాన్ని యిది ఎంతమాత్రం తృప్తిపరచదని తెలియ చేసింది.

లోపభూయిష్టమైన కార్పొరేషన్ ప్రతిపాదనలు

అంతేగాక కార్పొరేషన్ ఈ కొత్త స్కేళ్ళ మార్పిడి మూలంగా 3 వ తరగతి ఉద్యోగులకు రు. 5/ఉ 4 వ తరగతి కార్మికులకు రు. 3 లు, కనీస లాభం చేకూర్చుతాయని ప్రకటిస్తూ వచ్చి యిప్పుడు వ్రాత మూలంగా పంపిన ప్రతిపాదనలో ఈ కనీస మొత్తములు కూడా తడుపరి వార్షిక యింక్రిమెంట్లతో పదింపు చేసుకుంటూ మనడం అసమంజసమని విమర్శించింది. మొదటి పేకమిషన్ ఈ విషయంలో ప్రతిపాదించిన పద్ధతిని ఈ స్కేళ్ళ మార్పిడి నిర్ణయం జరగాలన్న డిమాండును పునరుద్ఘాటించింది.

కంట్రోలర్, గ్రేడ్ 1 డ్రైవరు, సెక్షన్ హెడ్‌క్లర్కు, సీనియర్ స్టాక్ వెరిఫైనర్, రికార్డు క్లేసర్, మొదలగు ఉద్యోగాలను మొత్తంగా రద్దుచేస్తూ కార్పొరేషన్ పంపిన వాదనలను కేంద్రకమిటీ తిరస్కరించింది.

ఈ ఉద్యోగాలను రద్దు పరచటమంటే క్రింది తరగతుల కార్మికులకు ప్రమోషన్లను నిరాకరించటం జరుగుతుందని ముఖ్యంగా, కండక్టర్లు, డ్రైవర్లు చాలా నష్టపోవటమే గాక, క్షేత్రస్థాయిలో అదే ఉద్యోగాల నిలిచిపోవలసి వస్తుందని అందుమూలంగా ఈ ప్రతిపాదనలను అంగీకరించ జాలమని కేంద్రకమిటీ స్పష్టంచేసింది.

కడుపుభత్యం జీవన వ్యయసూచికకు అనుగుణంగా చెల్లించుటకు తగు ప్రతిపాదనలు ఏమీ పంపక పోవటం 1966 మే 15 వ తేదీ ఒప్పందంలో కార్పొరేషన్ యిచ్చిన హామీని ఉల్లంఘించటమే అవుతుందని కేంద్ర కమిటీ నిరసించింది. అంతేగాక కడుపుభత్యం విషయంలో కార్పొరేషన్ తన అభిప్రాయాన్ని స్పష్టపరచాలని డిమాండ్ చేసింది.

నైట్ అలవెన్సులు

నైట్ అవుట్ అలవెన్సులను నేటి పరిస్థితులకు అనుగుణంగా పెంచాలన్న యూనియన్ డిమాండ్‌కు ప్రస్తుతము అమలులో వున్న రు. 2/44 లు రు. 3/34 రేట్లను రు, 2/50లు, రు. 3/50 లు లకు పెంచుతామన్న కార్పొరేషన్ ప్రతిపాదన హాస్యాస్పదంగా వున్నదని కార్పొరేషన్ వాస్తవికతను గుర్తించుట లేదనుటకు యిదొక నిదర్శనమని అభిప్రాయపడింది.

ఇంటిఅద్దె అలవెన్సును అనేకడిపోలకు అమలుజరుపుటకు ఉద్యోగుల సంతతికి విద్యా విషయంలో సహాయంచేయుటకు, కార్పొరేషన్ పంపినప్రతిపాదనలు పూర్తిసంతృప్తికరంగా లేకపోయినా కార్మికులు గతరెండు సంవత్సరాలఆందోళనపలితంగాసాధించబడగిరిగినసూతనహక్కులుగాగుర్తింపుతగుమార్పులు జరగాలని అభిప్రాయపడింది.

అదే విధంగా మెకానికల్ సిబ్బందిలో గ్రేడ్ 1 ఏర్పాటు చేయుటకు కార్పొరేషన్ ప్రతిపాదనను యింకా స్పష్టమైన రూపంలో తీసుకురావాలనీ. ఒక్క మెకానికల్ తరగతిలోనే గాక అనుసంధాన తరగతులలో గూడా 'గ్రేడ్ 2' ఏర్పాటు చేయాలని అభిప్రాయపడింది.

జంట నగరాలలో 'గ్రేడ్ 1' డ్రైవరు ఉద్యోగాల రద్దును వ్యతిరేకిస్తూ, దీనిని అమలులో వుంచటమే గాక, హనుమకొండ, కొత్తగూడెం డిపోలలో గూడా అమలు పరచాలనీ యూనియన్ డిమాండ్ పునరుద్ఘాటించింది.

కార్పొరేషన్ కొత్తగా ప్రతిపాదించిన సిటీ-కమ్. లీవ్ అలవెన్సు కార్మికులకు ఏమాత్రం లాభదాయకం కాదని అందుమూలమున అంగీకారయోగ్యం కాదని స్పష్టం చేసింది.

అంగీకారంకాని కార్పొరేషన్ ప్రతిపాదనలు

పై పరిస్థితులలో కార్పొరేషన్ ప్రతిపాదనలు అంగీకరించుట అసాధ్యమనీ. కార్పొరేషన్ వాస్తవికదృష్టిని ప్రదర్శించి కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించాలనీ. యూనియన్ ప్రతిపాదనలను క్షుణ్ణంగా ఆలోచించాలని డిమాండ్ చేస్తూ, యిప్పటికార్పొరేషన్ కోరణి కార్మికులను వీర్చి వారిలో వారికి తగవులుపెట్టే విధంగా వుందని అది ఎంతమాత్రము సంస్థకు లాభంచేకూర్చక పోగా కార్మికులు అంతా ఐక్యంగా తమ కోర్కెల సాధనకు దీర్ఘకాలికమై ఆందోళనకు పురికొల్పుతుందని హెచ్చరించింది.

కార్మికులందరూ కార్పొరేషన్ ప్రతిపాదనల మూలంగా జరుగు నష్టాలను మూలంకనంగా అర్థం చేసుకోవాలనీ. న్యాయమైన కోర్కెల సాధనకు ఏ త్యాగానికైనా సిద్ధపడాలని దీర్ఘకాలిక ఆందోళనా కార్యక్రమాన్ని చేపట్టాలని అవసరమైనపరిస్థితులలో "సమ్మె"కు ప్రయత్నాలు జరపాలని కేంద్ర కమిటీ పిలుపిచ్చింది.

శ్రీ ఎ. రాములుకు వీడ్కోలు

కేంద్ర యూనియన్ కార్యదర్శి జంట నగరాల బ్రాంచి యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ. రాములు 6 వారాల పాటు సోవియట్ యూనియన్ పర్యటనకు వెళ్తున్న సందర్భమున కేంద్ర కమిటీ ఆయనకు వీడ్కోలు చెప్పింది.

ఈ సందర్భంలో శ్రీయుతులు మఖ్దూం మొహియుద్దీన్, ఆర్. సి. రంగారావు, వి. రామారావు, సుధాన్, ప్రభృతులు ప్రసంగించారు.

గుంటూరు డిపో కార్మికుల సమావేశం

ఈరోజు సాయంత్రం శ్రీ భాషామియా అధ్యక్షతన జరిగిన గుంటూరు డిపో కార్మికుల సమావేశంలో శ్రీ యుతులు మఖ్దూం వై. వి. రావు ప్రసంగించారు కార్మికుల డిమాండ్లపై కార్పొరేషన్ ప్రతిపాదనలను వివరించి. వాటి మూలంగా కార్మికులకు గలుగు లాభాలకంటే నష్టాలు దాలా తీవ్రకరమైనవని అందువల్ల వాటిని కార్మికులు ఏమాత్రం అంగీకరించరాదని న్యాయమైన కోర్కెల సాధనకు పోరాటానికై సిద్ధమవాలని ఉద్ఘాటించారు. కేంద్ర కమిటీ నిర్ణయాలను వివరించారు. సమావేశంలో ప్రసంగించిన కార్మిక ప్రతినిధులు కేంద్ర కమిటీ నిర్ణయాలను సమర్థించి యూనియన్ కార్యక్రమాన్ని అమలు పరచుటకు అన్నిరకాల సన్నాహాలను జరుపుతామని హామీయిచ్చారు.

కాంగ్రెసు విధానం చేసేవారికు ఉరిత్రాడు

మోరి బహిరంగ సభలో శ్రీ పుత్సల సత్యనారాయణ ఉద్ఘాటన

రామచంద్రపురం, నవంబరు 27

"కాంగ్రెసు ప్రభుత్వ విధానాలు చేసేవారికి ఉరిత్రాళ్లుగా పరిణమిస్తున్న"వని ప్రదేశ్ చేనేతసంఘ ఉపాధ్యక్షులు శ్రీ పుత్సల సత్యనారాయణ మోరి బహిరంగసభలో అన్నారు.

నవంబరు 20, 21, 22 తేదీలలో ఆంధ్రప్రదేశ్ చేనేతసంఘ ఉపాధ్యక్షులు శ్రీపుత్సల సత్యనారాయణ రాష్ట్రీయ సంయుక్త కార్యదర్శి శ్రీ అల్లకతాచార్యులు కోనసీమ అమలాపురం రాజోలు, కొత్తపేట తాలూకాల్లోని కొన్ని ముఖ్యచేనేత కేంద్రాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో డిశంబరు 7, 8 తేదీలలో (ఉప్పాడ) కొత్తపల్లి గ్రామంలో జరుగుతూన్నగోదావరిజిల్లాచేనేతసంఘకార్యకర్తల సదస్సుసన్నాహాలను పూర్తిగావించిన సందర్భంగా, 21 వ తేదీరాత్రి రాజోలు తాలూకా మోరి గ్రామంలో బహిరంగ సభ జరిగింది.

ఈ సభకు శ్రీ బళ్ళ వీరరాజు అధ్యక్షత వహించారు. మొదట శ్రీఅల్లకతాచార్యులు గారు ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"పెట్టుబడిదారీ ఆర్థిక విధాన పరిణామంలో చేనేత పరిశ్రమను శాశ్వతంగా సమాధిచేయాలనే తలంపును, కాంగ్రెసు ప్రభుత్వ ప్రణాళికలు త్వరితం చేస్తున్నాయి. ఈ తలంపు చేనేత పరిశ్రమపట్ల గాంధీజీకి గల దృక్పథానికి విరుద్ధమైనది.

చేనేతకు ప్రణాళికలు చేస్తున్న అపకారం

ప్రణాళికలో చేనేతకు కల్పించిన కనీసపు హామీలను కూడా కాలరాచి ఉత్పత్తి-విక్రయం రంగాల్లో చేనేతకు తీవ్రమైన పోటీ పరిశ్రమగా ఇక్స్‌టైల్ రంగాన్ని అధునాతనం చేయడానికి కాంగ్రెసు ప్రభుత్వాలు తయారౌతున్నవి, చేనేతరంగంలో నిరుద్యోగ సమస్యను పట్టించుకోకుండా, జాతీయాభివృద్ధి ప్రణాళికల యొక్క ప్రగతి లక్ష్యాలను నెరవేర్చకుండా, ధనికులను మరింతధనికులుగానూ పేదలను మరింత నిరుపేదలుగానూ, మార్చివేసిన పెట్టుబడిదారీ విధ పరిణామంలో, గారడీహంతో కూడిన అధికోత్పత్తి వస్త్రలక్ష్యాలకు ప్రాధాన్యత ఇస్తూ, ఉత్పత్తిని అరాచకం చేశారు.

ఈ రంగానికి రానున్న భవిష్యత్ ప్రమాదాన్ని గుర్తించి ప్రభుత్వం అవలంబించే చేనేత వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు, చేనేత ఉద్యమం ఉపక్రమించాల్సి వుంది. అట్టి ప్రతిఘటన, చేనేత కార్మికోద్యమం సమైక్యమై నుసంఘటితం కావటంమీదనే ఆధారపడి యున్నదని శ్రీ జాతాచార్యులు స్పష్టంచేశారు.

తరువాత శ్రీ పుత్సల సత్యనారాయణగారు ఇలా అన్నారు.

దేశంలో బలవంతులైన పెట్టుబడిదారుల ప్రభుత్వాన్ని వశపర్చుకుని. ఈ అయుధంలో అసంఖ్యాకులైన శ్రామిక ప్రజానీకాన్ని బలహీనులుగా మార్చివేసి, విజయింగా దోచుకుంటున్నారు. ఈ దుస్థితినుంచి దేశం విముక్తి పొందాలంటే, బలవంతుల ప్రభుత్వం పోవాలి. అయితే, ఇది సామాన్య విషయంకాదు,కాదని మనం మాట్లాడకుండా ఉండలేము. ఎందుకంటే, ఏ ప్రభుత్వమైన అది అవలంభిస్తున్న విధానాలతో ప్రజా జీవితం పెనవేసుకుని ఉంటుందిగనక, మనం ఆ విధానాలయొక్క మంచి చెడ్డలను పరిశీలించక తప్పదు. ప్రభుత్వ విధానాలు చేనేత కార్మికుల జీవితాలకు "ఉరిత్రాళ్లు"గా తయారైనందునే చేనేత ఉద్యమం, ప్రభుత్వ వక్ర విధానాలపట్ల బాధ్యతతో మనం వ్యవహరించాల్సి వచ్చింది.

చేనేత కాంగ్రెసు నాయకుల విద్రోహం

అయితే, ఇంతకాలమూ, ఆ బాధ్యతను గురించి ఆలోచించే నాయకులు తాపేనని లోకానికి చాటుతున్న చేనేత కాంగ్రెసు నాయకులు కూడా, ప్రభుత్వంలోని చేనేత విద్రోహులతో చేతులు కలిపి. సహకార నూలు మిల్లులలోనూ, స్టేట్ సొసైటీలలోనూ తమఅధిపత్యాన్ని దృఢపర్చుకుని. లక్షలకొద్దీ ధనాన్ని దుర్వినియోగపర్చి. నీతి నియమాలు లేకుండా నేటికీ చేనేత ప్రభువులుగా దర్జాపనీ కాబడుతున్నారు.

మరి, ఈ ప్రభువులనుంచి కూడా సహకార చేనేతరంగం అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చింది. కష్టించి కూడబెట్టుకున్న ప్రాథమిక చేనేత సొసైటీల మూలధనం నుంచి వేలరూపాయలు పేర్లరూపంలో మిల్లుల నిర్మాణానికి చెల్లిస్తే, ఆ డబ్బు పూర్తిగా హరించుకుపోయిందని ఈనాడు వారే చెప్పుకోవలసిన స్థితిలో పడ్డారు.

అయినా, వారు తమ గుత్తాధిపత్యాన్ని యథేచ్ఛగా కొనసాగించాలని తాపత్రయ పడుతున్నారు. అందుచేత వీరి తాపత్రయానికి తాళం కలిపి కృతిని మేళవించే రోజులకు ఇకనైనా స్వస్తిచెప్పకపోతే, సహకార చేనేత ఉద్యమం విముక్తి పొందజాలదని శ్రీ సత్యనారాయణ హెచ్చరిస్తూ ఇంకా ఇలా అన్నారు.

దేశంలో చేనేత పరిశ్రమ అవసరమా? లేదా? అనే విషయాన్ని తేల్చవలసింది. మనంగానీ, ప్రభుత్వంగానీకాదు. ఈ పరిశ్రమ ఉనికి విస్తార జనదాహార్యంతో అధారపడివున్నందున ఈవర్గంసామాజికజీవితంలో నిర్వహించాల్సిన పాత్రనుబట్టి వచ్చింది. కాని ఈరెండుకోట్ల చేనేతప్రజల సామాజిక పాత్రను గురించి ఆలోచించకుండా చేనేతను రద్దుచేయాలంటున్నది ప్రభుత్వం.

చేనేత కార్మికుల బాధ్యత

అయితే, ఈవృత్తిజీవనాన్ని విసర్జించినూతనంగాఉపాధులనుపొందగలిగేపూర్వసమయంలో చేనేత కార్మికులు కూడా తమ సామాజిక బాధ్యతలపట్ల ఆధునిక విజ్ఞానంతో పరివర్తన చెందటానికి అభ్యంతరం చెప్పరు. కానీ, అటువంటి దశ నేటి పెట్టుబడిదారీయుగంలో ఊహించరానిది కావటం వల్లనే చేనేత ఉద్యమం తన రంగం యొక్క మనుగడనూ, రక్షణనూ, జాతీయార్థిక విధానంలో సముచిత స్థానాన్నీ. కాంక్షిస్తూన్నది.

కడగట్టిన కాంగ్రెసు ప్రభుత్వం మన వాంఛితాన్ని నిరంకుశంగా భగ్నంచేస్తోంది. అందుకే మన పోరాటం, మన జీవితహక్కులరక్షణకొరకు రక్షించబడి, పాదించటం అత్యవసరం. అని ఆయన ప్రసంగంలో తెలియజేశారు.

తిరుపతి ఇస్కాన్ శాఖ వార్షికసభలో ప్రార్థన దృశ్యం: వేదికపై వున్నవారు ప్రొఫెసర్ శ్రీమతి సరస్వతి చెన్నకేశవన్, సోవియట్ ప్రతినిధి వి.బి.రొమాస్కిన్, యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డా॥ నీలకంఠం, డా॥ జి.యన్, రెడ్డి, శ్రీ కాట్రగడ్డ గంగయ్య తదితరులు.

ప్రాథమిక పాఠశాలలో

కండక్టర్లకు జీతాలురానిస్థితి

రాష్ట్రఉపాధ్యాయ సంఘనాయకులు శ్రీ చిక్కంనాగేశ్వరరావు ప్రకటన

అమలాపురం, నవంబరు 27

"రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల కండక్టర్లకు 8 నెలల నుండి జీతాలు యిచ్చుటలేదని, వారనేక ఇబ్బందులకు లోనై తమ జీవితాలను వెళ్ళబుచ్చలేక అవస్థలు పడుచున్నారని, ఆకలిచావులు సంభవిస్తే అందుకు పూర్తిబాధ్యత ప్రభుత్వం వహించవలసి ఉంటుందని, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీ చిక్కం నాగేశ్వరరావు ఒక ప్రకటనలో ప్రభుత్వంమీద దావావేస్తామని అంటున్నారు. సిబ్బంది జీతాలు యింటి అద్దెలు చెల్లింపలేని దివాళా స్థితి ఎందుకు కలిగిందో అనూహ్యంగా వుంది.

కంటెంజెన్సీలు యివ్వనందున కొన్ని పాఠశాలలో కనీసం సుద్దముక్కలులేని పరిస్థితి ఏర్పడుతున్నది. గాన వెంటనే ప్రభుత్వం వారు కదలి సిబ్బంది జీతాలు యింటి అద్దెలు, కంటెంజెన్సీలు చెల్లించి నిరుపేదలైన కండక్టర్లకు కుటుంబాలను రక్షించాలని ప్రభుత్వమును కోర్తున్నాను.

తూర్పు పాక్‌లో అయూబ్ వ్యతిరేక ప్రదర్శనలు

క్రిష్ణనగర్, నవంబర్ 26

పశ్చిమపాక్‌లో ప్రారంభమైన అయూబ్ వ్యతిరేక ఆందోళనలు తూర్పుపాకిస్తాన్‌కు కూడా వ్యాపించాయి.

నేడు తూర్పు పాక్‌లోని న్యాయవాదులు, విద్యార్థులు వేరువేరుగా ఊరేగింపులు జరిపి భుట్టో తదితర రాజకీయ నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

తూర్పుపాకిస్తాన్‌కు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలనీ, రాజకీయ నాయకులను విడుదల చేయాలని ఖుల్నాలో బ్రహ్మాండమైన ఊరేగింపులు జరిగాయి.

తగు జాగ్రత్తల నిమిత్తం ప్రధాన నగరాలలోజిల్లా కేంద్రాలలో పెద్దఎత్తున పోలీసు బందోబస్తులు ఏర్పాటు చేయబడ్డాయి.

శిస్తులు, తక్కావీ అప్పులు వసూలు

వాయిదా వేయాలని నిర్మల్ తాలూకా రైతు సదస్సు తీర్మానం

ఆదిలాబాదు, నవంబరు 27

శిస్తువసూళ్లు, తక్కావీ అప్పులు వసూలు ఆపాలని ఆదిలాబాద్‌జిల్లా నిర్మలతాలూకా రైతుసంఘ కార్యకర్తల సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

నిర్మల్‌తాలూకా రైతుసంఘ కార్యకర్తల సమావేశం నవంబరు 17 వ తేదీ నిర్మల్‌లో జరిగింది. డిసెంబరు తొలివారం వరకు రైతుసంఘ సభ్యత్వం పూర్తిచేసి - తాలూకా కార్యకర్తల సమావేశం జరిపి కార్యవర్గం ఎన్నుకొనుటకు నిర్ణయించారు.

ఈ సమావేశంలో యింకా పలు తీర్మానాలు చేశారు.

బోథ్ తాలూకా కార్యకర్తల సదస్సు

బోథ్ తాలూకా రైతుసంఘ కార్యకర్తల సమావేశం నవంబరు 16 వ తేదీ సొనాల గ్రామంలో జరిగినది. 12 గ్రామాల రైతుసంఘ కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. జిల్లా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి కూడా సమావేశంలో పాల్గొని జిల్లా రైతుసంఘ సమావేశ నిర్ణయాలను వివరించారు.

డిసెంబరు ఆఖరు వరకు సభ్యత్వం చేర్చించడం పూర్తిచేసి గ్రామ కమిటీలను లర్చర్చి తర్వాత తాలూకా మహాసభ జరుపాలని నిర్ణయించడం జరిగింది.

భూస్వామికి అనుకూలంగా చెరువు మరమ్మతు

ఆపాలని సబ్-కలెక్టరువద్దకు కమ్యూనిస్టు నాయకుల రాయబారం

నూగూరు, నవంబరు 27

ఖమ్మంజిల్లా నూగూరు తాలూకాలోని, వర్లప్రాంతములో గన్నవరం కాలనీ చెరువు మరగొమ్ము నీరు మామూలుగా వున్న ఎరల ఎవ్వరికీ నష్టంలేదు. దీనివలన యిక్కడి ఒక పెద్దరైతుకు కొద్ది నీటినష్టం జరుగుచున్నదని దీని మరమ్మత్తు జరిపితే ఈ ప్రాంతములోని 4, 5 గ్రామాల గిరిజనులకు తీవ్రమయిన నష్టం జరుగును. మరగొమ్ము తెగగొట్టి నీటిని మరొకవైపు నకు మళ్ళించినందున యిక్కడున్న గిరిజనుల మాగాణి భూమి 645 ఎకరాలలో అసలు పంటలు పండకుండా పోవుచున్నదని. ఈపనిని, అసమామూలుగా ఆ నీటిని, పోనివ్వాలని, దండుపేట క్యాంపులోనున్న భద్రాచలం రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ పి. అప్పన్న కు యిక్కడి రైతులు డివిజనల్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. భూపతిరావు శ్రీ వీరయ్య నాయకత్వాన.కల్సుకొని మెమొరాండం యిచ్చి నవంబరు 17 న రైతులకు జరిగేనష్టాన్ని గూర్చి మాట్లాడినారు.

మెమొరాండంమునకు సమాధానంగా, అందును సంబంధించిన డిపార్టుమెంటువార్లి కల్సు కొని; నష్టపరచకుండా తగు సహాయం చేస్తామని చెప్పారు.

ఈచెరువును, పబ్లిక్‌వర్కు డిపార్టుమెంటువారు మరమ్మత్తు చేయిస్తున్నారు. అలాగే ఈ ప్రాంతంలోని ఫారెస్టు డిపార్టుమెంటువారు రైతులను, గిరిజనులను అనేక రకాలుగా దాటించుచున్నారనీ, దినకూలి యివ్వకుండా అతని పనులు చేయించుచున్నారని, వర్ల ఫారెస్టుగార్డు అక్రమాన్ని గూర్చికూడా తెలియజేశారు.

ఈ ప్రాంతంలోని 70 మంది రైతులు, గిరిజన కార్పొరేషను, భద్రాచలం బ్రాంచిలో సభ్యత్వం కల్గియున్నారు. వారి అందరికీ అప్పులు యివ్వాలనికూడా తెలిపారు.

పై డిపార్టుమెంటువారికి(వ్రాసి, ఫారెస్టు అక్రమాలను జరుగకుండా తగు సహాయం చేస్తామని. అలాగే గిరిజన కార్పొరేషన్ నుండి డబ్బు రాగానే అప్పులు యిచ్చేఏర్పాట్లు చేస్తామనీ, భద్రాచలం రెవెన్యూ డివిజనల్ ఆఫీసరుగారు వర్గసభ్యులకు తెలియజేశారు.

తాలూకా కొక జూనియర్ కాలేజీ

నెలకొల్పాలని కడపజిల్లా టీచర్సు గిల్డు అభ్యర్థన

కడప, నవంబరు 27

ప్రతి తాలూకా కేంద్రంలోనూ ఒక జూనియర్ కాలేజీ నెలకొల్పాలని కడపజిల్లా టీచర్సు గిల్డు కార్యవర్గ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

కడప జిల్లా టీచర్సు గిల్డు కార్యవర్గ సమావేశము యిటీవల అధ్యక్షులు శ్రీ డి. కొండారెడ్డి అధ్యక్షతన సమావేశమైనది. సమావేశములో కార్యవర్గ సభ్యులు, ప్రత్యేకాహ్వానితులు మొత్తము 30 మంది పాల్గొన్నారు. శాసన మండలిలో ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ వి. విజయరామరాజు హాజరైనారు.

కార్యదర్శి శ్రీ వి. రమణారెడ్డి రిపోర్టును ప్రవేశపెడుతూ పోయిన కార్యవర్గ సమావేశము నుండి యీనాటివరకు జిల్లా గిల్డు సాగించిన కృషి. తీసికొన్న ఉపాధ్యాయుల సమస్యలను వివరించారు.

విమ్మట తాలూకాల కార్యదర్శులు తమ తాలూకాలలో జరుగుచున్న కృషిని వివరించారు. జిల్లా గిల్డు సహాయ కార్యదర్శి శ్రీ పి. కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో గిల్డుపేరు ప్రతిష్టలు దినదినాభివృద్ధి చెందుతున్నవనీ. అయితే కొన్ని పరిస్థితులలో సంఘము ఆర్థికముగా వెనుక బడుతున్నదనీ, ఆ లోటును తీర్చు తీర్మానించడమైనది.

గ్రేడు II నుండి గ్రేడు I కు ప్రమోషను చేయబడిన తెలుగు మరియు హిందీపండితుల సర్వీసును 1965 నుండి రెగ్యులరైజ్ చేయాలని జిల్లాపరిషత్ ఛైర్మన్‌గారిని కోరుతూ తీర్మానించడమైనది.

ఆధిక వేతనాలకై వ్యవసాయ కార్మికుల పోరాటం

అంబాజీపేట, నవంబరు 25

తూర్పుగోదావరిజిల్లా కొత్తపేట తాలూకా కె. పెదపూడి గ్రామ వ్యవసాయ కార్మికుల సమావేశం ఈ నెల 20 న శ్రీ మానేపల్లి సాంబమూర్తి ఇంటివద్ద జరిగింది. సమావేశంలో తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కుసుమ చినవీరస్వామి, శ్రీ వడ్డి మోహనరావు, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వీరపుంట గంగాధరరావు ప్రభృతులు పాల్గొని తాలూకాలోని వ్యవసాయ కార్మికోద్యమం గురించి, హెచ్చు కూలిరేట్ల సాధనకై వివిధ ప్రాంతాలలో సాగుతున్న పోరాటంగూర్చి వివరించారు. అన్ని తరుణాలలోనూ కుం. 2 ర ధాన్యం కూలిని సాధియంచాలని తీర్మానించబడింది. గ్రామంలోగల అన్ని వ్యవసాయ కార్మిక పేటలకు ప్రాతినిధ్యం వహించే 15 మందితో ఒక కమిటీ ఏర్పడింది.

పబ్లిక్ రంగంలోని పరిశ్రమల పరిశీలన సంఘాలు

సభ్యులకు సూచనకు మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, నవంబరు 26

పబ్లిక్‌రంగంలో పరిశ్రమల నిర్వహణను పరిశీలించేందుకు పార్లమెంటరీ కమిటీలను ఏర్పాటుచేయాలని కొంతమంది రాజ్యసభ సభ్యులు చేసిన సూచనను ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ తిరస్కరించారు.

పబ్లిక్ రంగంలోని పరిశ్రమల నిర్వహణను పరిశీలించేందుకు మరికొన్ని కమిటీలను ఏర్పాటుచేయమని కోరటం మంచిది కాదని శ్రీ పంత్ అన్నారు.

ప్రస్తుతంవున్న 72 పరిశ్రమల నిర్వహణను పరిశీలించేందుకు ఇప్పుడువున్న ఒక కమిటీకి సాధ్యంకాదని. అందువలన మరొక మూడు పార్లమెంటరీ కమిటీలను ఏర్పాటు చేయాలని శ్రీ అర్జున్ అరోరా, జి. ఎ. అప్పాన్‌లు డిమాండ్ చేశారు. ప్రస్తుతం వున్న కమిటీ సంవత్సరానికి 6 పరిశ్రమలను మాత్రమే పరిశీలించగలదని కమిటీ ఛైర్మన్ శ్రీ బి.యన్. తివారి తెలియ చేశారని శ్రీ అరోరా అన్నారు.

ఈ విధంగా కనుక జరిగితే 12 సంవత్సరాల కొక మారు మాత్రమే ఒక పరిశ్రమను పరిశీలించవలసి వుంటుందని అన్నారు.

పబ్లిక్ రంగంలోని పరిశ్రమల నిర్వహణ సరిగాలేనని సభ్యులు చేసిన విమర్శను శ్రీ పంత్ అంగీకరించారు. కొన్ని పరిశ్రమలలో లాభాలు పెరుగుతున్నాయని, మరికొన్నింటిలో నష్టాలు పెరుగుతున్నాయని అన్నారు. పరిపాలన సంస్కరణల కమిటీ సిఫార్సులను అమలు పర్చటం ద్వారా పరిస్థితి మెరుగుపడే అవకాశం వున్నదని శ్రీ పంత్ అన్నారు.

ప్రభుత్వం ప్రతిసారి అనవసరమైన జోక్యం చేసుకోవటంవలననే పబ్లిక్‌రంగంలోని పరిశ్రమల పరిస్థితి అధ్వాన్నంగా తయారయిందని శ్రీ ఎ. జి. కులకర్ణి అన్నారు. కేంద్ర సచివాలయ అధికారులనుండి ఈ పరిశ్రమలనుకనుక తొలగిస్తేనే పరిస్థితి బాగు పడుతుందని ఆయన అన్నారు.

పరిశ్రమలలో స్వయం ప్రతిపత్తి అవసరమైనప్పటికీ, వాటి నిర్వహణ విషయమై ఎక్కువ పెట్టుబడిపెట్టిన ప్రభుత్వం పరిశీలించక తప్పదని శ్రీ పంత్ అన్నారు.

వరదలవలన రైల్వేలకు రు. 132 లక్షలనష్టం

గుజరాత్, రాజస్థాన్ లలో జూన్, అక్టోబరు మాసాల మధ్య సంభవించిన వరదల వలన దాదాపు 132 లక్షల విలువగల రైల్వే ఆస్తికి నష్టం సంభవించిందని నేడు లోక్‌సభలో రైల్వేశాఖస్టేట్‌మంత్రి శ్రీ అలీఖాన్ మొహమ్మద్ తెలియచేశారు.

గుజరాత్‌లో సంభవించిన విపరీత వరదల వలన ఈ నష్టం సంభవించిందని రైల్వే శాఖామంత్రి శ్రీ పునాచా తెలియచేశారు.

అసాధారణ వరదల నుండి తట్టుకునేందుకు అవసరమైన చర్యలను తీసుకోవటం జరుగుతుందని శ్రీ పునాచా హామీ ఇచ్చారు.

15,000టన్నుల వసుమతి బియ్యం ఎగుమతి

భారతదేశం ఈ సంవత్సరం దాదాపు 15,000 టన్నుల వసుమతి బియ్యాన్ని ఎగుమతి చేస్తుంది. ఈ విషయాన్ని నేడు లోక్‌సభప్రశ్నోత్తరాల సమయంలో వాణిజ్య శాఖ ఉప మంత్రి శ్రీ మహ్మద్ షహీదులేషి తెలియచేశారు.

ప్రస్తుతం మార్కెట్టులో టన్ను బియ్యం ఖరీదు రు. 1,926 వరకు వున్నదని దీని వలన రు 2.8 కోట్ల వరకు విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది అని అన్నారు.

తదుపరి శ్రీ విజయ రామరాజు జూనియర్ కాలేజీలు పే కమిషన్ రిపోర్టు,భవిష్యత్తులో తీసుకోవలసిన కార్యక్రమాలను గురించి వివరించారు.

తరువాత ఈక్రింది తీర్మానాలు చేయబడినవి.

ఉపాధ్యాయులు కట్టుచున్న ప్రాపిడెంటు ఫండు అకౌంట్ల వివరాలను 1962-63 తరువాతనుండి తెలుపుటలేదు. కనుక ఆ వివరాలను తెలియచేయాలని జిల్లాపరిషత్ ఛైర్మన్ సెక్రటరీలను కోరుతూ తీర్మానించడమైనది.

ఉత్తర వియత్నాంపై రెండు అమెరికా విమానాల కూల్చివేత

సైగాన్, నవంబరు 26

ఉత్తర వియత్నాంపై విన్న దాడిచేసిన రెండు అమెరికా యుద్ధ విమానాలల్లో రెండింటిని ఉత్తర వియత్నాం కూల్చివేసిందని నేడు ఒక్కడ అమెరికా సైనికాధికారి తెలిపాడు

ఉత్తర వియత్నాం మిగ్ విమాన దళం పోరాటంలో పాల్గొన్నదని ఆ అధికారి పేర్కొన్నారు.

విజయవాడ

357.1 మీ 840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని: ముకుందమాల; 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పొలం పనులు: 7.00 తె. వా; 7.15 హై. రిలే: 7.40 దల్లపల్లి సీతాదేవి: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 ప్రసార సమాప్తి.

11.45 ప్రాథమిక పాఠశాలలకు - సమన్వయ కర

విశాలాంధ్ర

1968, నవంబరు 28 గురువారం

పన్నులఎగవేత!

దేశ మొత్తంపై ఈ సంవత్సరం మార్చి 31 తేదీకి 622 కోట్ల రూపాయల ఆదాయపు పన్ను బకాయాలు వున్నాయని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ కె. సి. పంత్ రాజ్యసభలో చెప్పకున్నారు ఇందులో 342కోట్లకులోపుగామాత్రమే వసూలయ్యే అవకాశముందని మంత్రివర్యులు అంచనా వేశారు. అనగా బకాయిల్లో కేవలం 55 శాతం వసూలుకాగా 45 శాతం ఎగనాం పెట్టేందుకు అవకాశముందని ప్రభుత్వ బాధ్యులే అంగీకరించుతున్నారు.

ప్రస్తుతం చుక్కఅంటుతున్న ధరల ప్రకారం సైతం మన దేశంలోనగటు తలసరి ఆదాయం ఏడాదికి 400 రూపాయలకు లోపుగా మాత్రమేవుంది. ఆదాయపు పన్ను చెల్లించేవారు సుమారు 12లక్షలు మాత్రమేవున్నారు. అందులోనూ లక్షలు, కోట్లు గడించే గుత్త వ్యాపారులే ఆదాయపు పన్ను ఎగవేసే ఘరానా బకాయిదార్లుగా వుంటున్నారు. అందుచేత వీరిపై కఠిన చర్యలు తీసుకోవడం అవసరమనీ, కనీసం వారి పేర్లను ప్రకటించాలనీ అన్ని పార్టీలకు చెందిన ప్రజాస్వామ్యవాదులు పార్లమెంటులో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కాని ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి మాత్రం పన్నులు ఎగవేసే గుత్తవ్యాపారుల పేర్లను బయట పెట్టు నిరాకరించారు. అలా వెల్లడిచేస్తే వాస్తవాలను దాచే ప్రయత్నాలు యినుమడించుతాయని సాకులు చెబుతూ తప్పించుకున్నారు.

మంత్రివర్యుల సమాధానాలు ఎవరినీ సంతృప్తి పరచవు. అందుచేతనే శ్రీయుతులు మోహన్‌ధారియా, చంద్రశేఖర్ లాంటి కాంగ్రెస్ సభ్యులు సైతం మంత్రులు చెబుతున్న సాకులు ఎగవేతదారులకు రక్షణ కల్పిస్తున్నాయని విమర్శించక తప్పలేదు.

అంతేకాదు. చిన్న దుకాణదారుల అమ్మకపు పన్ను, రైతులు భూమిశిస్తు బకాయిపడితే అలాంటివారిపై ప్రభుత్వ యంత్రాంగం వురుకులు పరుగులు పెడుతుంది. ముఖ్యంగా గ్రామాల్లో బకాయిదార్ల ఇళ్ళనుంచి చరాస్థులను బయటకీడ్చి, వేలంవేసి వసూలు చేయటానికి ఏమాత్రం తటపటాయించడం లేదు. అలాంటప్పుడు ఆదాయపు పన్ను ఎగవేతదారులైన ఘరానా పెద్ద మనుషుల పేర్లు బయటపెట్టేందుకు మంత్రులు తిరస్కరించడం కేవలం పక్షపాత వైఖరిగానే నిరసించాలసి వుంటుంది.

జనరల్ ఎన్నికల సమయంలో ఘరానా గుత్తవ్యాపారులు, బడా భూస్వాములు పాలకవర్గ పార్టీలైన కాంగ్రెసు, స్వతంత్ర వగైరాలకు విశేషంగా విరాళాలిస్తారు. ఆ ప్రాబల్యంతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆకడతారు. వారి పన్నుల ఎగవేతయెడల మంత్రివర్యులు ఉపేక్షాభావం వహించడానికి మూల కారణ మదే ననడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

దేశంలోకల్లా హెచ్చు ఆదాయాలను పొందే గుత్త వ్యాపారులు ఈ విధంగా వందలకోట్ల ఆదాయపు పన్నులను ఎగవేసేందుకు ప్రభుత్వం అవకాశమిస్తుంటే ప్రజాళికా నిర్వహణకు అర్థిక వనరులు ఎచటనుంచి వస్తాయి? లక్షలు, కోట్లు గడించేవారిని యిలా వదలివేస్తూ, జనసామాన్యంపై పడే పరోక్ష పన్నులను, రైతాంగంపై పన్నుల భారాన్ని పెంచాలనడం కంటే దుర న్యాయం మరొకటి వుండబోదు.

సోవియట్‌భారతదేశాలమధ్య ఫలప్రదమైన ఆర్థికసహకారం

సోవియట్ - భారత సాంకేతిక ఆర్థిక సహకారం ఇతర వర్తమాన దేశాలతో సోవియట్ సహకారంలాగానే లెనినిస్టు మాత్రమైన శాంతి, అంతర్జాతీయ స్నేహము అనే సూత్రంపై ఆధారపడివుంది, పూర్తి సమానత్వం, ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోకుండా వుండటం, ప్రతి దేశపు ప్రజాళిక సమగ్రతనూ సర్వతంత్ర స్వాతంత్ర్యాన్ని గౌరవించడం అనే సూత్రాలపై కొనసాగుతున్నది.

సోవియట్ యూనియన్ తన అంతర్జాతీయ కర్తవ్య భావంతోనూ భారత ప్రజలు తమ అర్థికాభివృద్ధికోసం జరిపే పోరాటంలోవారికి సహాయం చేయాలనే చిత్తశుద్ధిగల కోరికతోనూ భారత దేశానికి తన స్వతంత్ర జాతీయ అర్థిక వ్యవస్థను నిర్మించుకోడంలో సర్వతోముఖమైన సహాయం చేస్తోంది.

ప్రభుత్వ యాజమాన్యం క్రింద పరిశ్రమను నిర్మించడంలోనూ అభివృద్ధి చేయడంలోనూ సోవియట్ యూనియన్‌కు అపారమైన అనుభవం వుందనేది జగద్విదితమే.

వర్తమానదేశాం అర్థికాభివృద్ధికి, ఆర్థిక స్వాతంత్ర్యసాధనకూ అవసరమైన ప్రధాన పరిశ్రమలను నిర్మించుకోడంలో వాటికి సహాయంచేయాలని సోవియట్ యూనియన్ ఆశయం. మేము భారతదేశానికిచ్చే సహాయం, లోహపరిశ్రమలు. ఇంధన పరిశ్రమలు (బొగ్గు చమురు) విద్యుచ్ఛక్తి, భారీఇంజనీరింగు పరిశ్రమలలాంటివాటి అభివృద్ధికే ఉద్దేశింపబడింది.

సోవియట్ - భారత ఆర్థిక సహకారం 12 సంవత్సరాలక్రితం 1955 ఫిబ్రవరిలో-ప్రారంభమైంది. అప్పుడు ఉభయదేశాలమధ్య మొట్టమొదటి అర్థిక ఒడంబడిక మీద సంతకాలు జరిగాయి. దాని ననుసరించి బిలాయ్‌లో పెద్ద ఉక్కు కర్మాగార నిర్మాణానికి గాను భారతదేశానికి సాంకేతిక సహాయం చేయడానికి సోవియట్ యూనియన్ పూనుకుంది.

అప్పటి నుంచి ఇంతవరకూ ఉభయ దేశాల ప్రభుత్వాల మధ్య 12 అర్థిక ఒడంబడికలు జరిగాయి. వాటి క్రింద సోవియట్ యూనియన్ భారతదేశానికి మొత్తం 1 227 మిలియన్ రూబుల్సు. అంటే 1,022 కోట్ల రూపాయలు దీర్ఘకాలిక ఋణాలను కేటాయించింది. భారతదేశం ఈ ఋణాలను రూపాయల లోనే తిరిగి చెల్లించుకోవచ్చు. సోవియట్ యూనియన్‌కు ఎగుమతి చేయబడే భారతీయ సరకులకువచ్చే ధనంగా వాటిని ఉపయోగించుకోవచ్చు.

ఇంతవరకు భారతదేశంలో సోవియట్ యూనియన్ సహాయంతో 66 పారిశ్రామిక తదితర ప్రాజెక్టులు నిర్మింపబడుతున్నాయి, వాటిలో కొన్నిటి నిర్మాణం పూర్తి అయింది. మరికొన్ని నిర్మాణంలో వున్నాయి. అందులో 27 ప్రాజెక్టులు పూర్తిగానో పాక్షికంగానో పని ఆరంభించాయి. బిలాయ్ ఉక్కు కర్మాగారం, రాంచీలోని భారీయంత్రనిర్మాణ కర్మాగారం, దుర్గాపూర్‌లోని బొగ్గుగని త్రవ్వకపు యంత్ర కర్మాగారం,. హరిద్వారా భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం. బరౌనీలోని కోయిలీలోని చమురు పరిశుద్ధి కర్మాగారాలు, బొగ్గుగనులు సాధించడమూ. ఉత్పత్తి పరిమాణాన్ని పెంచడానికిగల అవకాశాలన్నిటిని ఉపయోగించుకోడమూ, సరకుల నాణ్యతను పెంచడమూ ఉత్పత్తి ఖర్చులను తగ్గించడమూ.

గమనించవలసిన మరొక ముఖ్య విషయం ఏమంటే సోవియట్-భారత ఆర్థిక సాంకేతిక సహకారం, భారతీయ ఇంజనీర్లకు, సాంకేతిక నిపుణులకూ, నిపుణులైన కార్మికులకు తర్ఫీదునివ్వడానికి వాస్తవమైన అవకాశాలను కలుగజేసింది. చాలమంది భారతీయ నిపుణులు ఉత్పత్తిలో అధునిక యంత్ర పరికరాలను సాంకేతిక శాస్త్రాన్ని ఉపయోగించడంలో ప్రవీణులయ్యారు.

కర్మాగారాల నిర్మాణ స్థలాలలో ఏర్పాటు చేయబడిన డిజైను బ్యూరోలు, శిక్షణ కేంద్రాలే గాక, బొంబాయిలో యునెస్కో ద్వారా సోవియట్ సహాయంతో నెలకొల్పబడిన భారత సాంకేతిక విద్యాసంస్థకూడా మంచి యోగ్యతలు గల ఇంజనీర్లను. సాంకేతిక నిపుణులను, శాస్త్రజ్ఞులను తర్ఫీదు చేయడంలో ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తోంది.

జాతీయ సాంకేతిక నిబ్బందిని తర్ఫీదు చేయడమనేదిసోవియట్-భారత సహకారంలో అత్యంత ముఖ్యమైన అంశం. అందుచేతనే 1966 డిసెంబరు 10 వ తేదీన సంతకాలు జరిగిన ఒడంబడికలో వివిధ శాఖలలో సాంకేతిక నిబ్బందిని తర్ఫీదు చేసే విషయానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడింది. ఇంజనీర్లను తర్ఫీదు చేయడానికి సాంకేతిక పాఠశాలలనూ నిపుణులైన కార్మికులకు శిక్షణ నిచ్చేటందుకు శిక్షణా కేంద్రాలనూ భారతీయ విశ్వవిద్యాలయాలకు అనుబంధంగా అభివృద్ధి కావడానికి నెలకొల్పేందుకు సహాయం చేయడానికి ఒడంబడికలో అవకాశం ఇవ్వబడింది. నిపుణులు ఒకరి దేశాన్ని మరొకరు సందర్శించి రావడమనేది కొనసాగుతోంది.

ఫలప్రదమైన సహకారం

సోవియట్ యూనియన్ భారతదేశాలమధ్య స్నేహ సంబంధాలను అర్థిక సహకారాన్ని మరింత అభివృద్ధి చేయడానికి, మరింత పటిష్టం మొనర్చడానికి చక్కని అవకాశాలున్నాయి.

సోవియట్ యూనియన్ భారతదేశాలమధ్య స్నేహ సహకారాలు మరింతఅభివృద్ధి చెందుతాయని. పటిష్టంఅవుతాయని. స్వశక్తిమీద ఆధారపడే భారతఆర్థిక వ్యవస్థనుస్థిర పడటానికి భారతదేశపు సంక్షేమానికి తోడ్పడతాయని. ప్రపంచశాంతిని మరింతబలపరుస్తాయని నా దృఢవిశ్వాసం.

వి. ఎస్. పావిన్

పంటకాలువ నీటిని సప్లయి చేయడం ప్రారంభిస్తే అక్కడి పంట రాలుబడి ఇంకా ఎక్కువ అవుతుంది.

1965 నవంబరు 25 వ తేదీన కుదుర్చుకోబడిన సోవియట్ - భారత ఒడంబడికననుసరించి మరో 5 ప్రభుత్వ విద్యుత్ క్షేత్రాలకు కావలసిన వ్యవసాయ యంత్రాలనూ పరికరాలనూ ఉచితంగా ఇవ్వడానికి సోవియట్ యూనియన్ అంగీకరించింది ఈ క్షేత్రాలు ఒక్కొక్కటి 8 - 10 వేల ఎకరాల వైశాల్యం కలిగి వుంటాయి. ఇవిగాక అలాంటివే మరో 10 క్షేత్రాలకూ వ్యవసాయ యంత్రాలను అద్దెకిచ్చే 15 కేంద్రాలకూ కావలసిన యంత్రాలనూ అనుకూలమైన షరతులపై ఇచ్చే ప్రతిపాదన సోవియట్ భారత సంస్థలమధ్య పరిశీలనలో వుంది.

నూతన దశ ....

ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమలకు పునాదిని నిర్మింపజేసే ప్రధాన లక్ష్యంగా గల సోవియట్ - భారత అర్థిక, సాంకేతిక సహకారంలో మొదటిదశ ప్రాతిపదికగానూ, విజయవంతంగానూ పూర్తి అయిందని చెప్పవచ్చు.

ఇటీవల సోవియట్ - భారత సహకారం ఒక నూతన దశలో ప్రవేశించింది. అదేమిటంటే. వివిధ పరిశ్రమలలో నిర్మింపబడే ప్రాజెక్టులను, వాటి సాంకేతిక అర్థిక పరిపుష్టిని ఆధునిక ప్రమాణాలకు సరిపోయేటట్లు బలపర్చడమూ, మరింతసాంకేతిక పురోగమనాన్ని సాధించడము.

ఇదివరకే పని ఆరంభించిన ప్రాజెక్టుల విషయంలో ప్రధానమైన కర్తవ్యం ఉత్పత్తిని అధికం చేయడం. ఎక్కువగా ఉత్పత్తి సాధించడానికి ఇప్పటికే పనిచేస్తున్న ప్రాజెక్టులూ, విద్యుత్ కేంద్రాలు వగైరా చేరివున్నాయి.

ఆరంభ దశలో సాలుకి 1.7 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తిచేసే శక్తి కలిగి ఆ తర్వాత ఆ ఉత్పాదకశక్తిని 4 మిలియన్ టన్నులకు పెంచేటట్టుగా బొకారోలో మరో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించడానికి 1965 ఆరంభంలో ఒక ఒడంబడిక చేసుకోబడింది. ఈ కర్మాగారం నిర్మాణం అప్పుడే కొనసాగుతోంది.

బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణంలో వున్న ప్రత్యేక లక్షణం ఏమంటే ఆ కర్మాగారానికి కావలసిన పరికరాలలో 60 శాతం (దాదాపు 130,000 టన్నులు) భారతదేశంలోనే తయారు చేయబడతాయి. ప్రధానంగా అవి సోవియట్ సహాయం తోనే నిర్మింపబడిన రాంచీ భారీ యంత్ర కర్మాగారంలో తయారు చేయబడతాయి.

చమురు పరిశ్రమ

భారత దేశంలో చమురు లభిస్తుందని సోవియట్ భారత నిపుణులు తమ సమిష్టి కృషిద్వారా రుజువు చేశారు. ఆ తరువాత చమురు ఖనిజ వాయు కమిషన్ ఏర్పాటు చేయబడింది. అప్పటినుంచి 14 కొత్త నిక్షేపాలు కనుగొనబడ్డాయి. భారత దేశం వివిధ ప్రాంతాలలో కనుగొనబడిన ఆ నిక్షేపాలలో చమురు,ఖనిజవాయు నిధులు చాలావున్నాయి.

ప్రభుత్వరంగంలో అంకాలేశ్వర్‌లో నెలకొల్పబడిన ప్రథమ చమురు గనులు ఉత్పత్తి నారంభించి రోజుకు 7,500 టన్నుల క్రూడ్ ఆయిల్‌ను సప్లయి చేస్తున్నాయి. ఇంతవరకు 9 మిలియన్ టన్నుల క్రూడ్ ఆయిల్ నిధులు కనుగొనబడ్డాయి.

ఒక అంకాలేశ్వర్‌నుండి ఉత్పత్తి అయ్యే చమురు. మూలంగానే భారతదేశం సాలీనా 8-10 కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని పొదుపు చేసుకోగల్గుతోంది.

విద్యుదుత్పాదకశక్తి

సోవియట్ సహాయంతో భారతదేశంలో నిర్మింపబడిన. నిర్మాణంలోవున్న 15 విద్యుత్ కేంద్రాల మొత్తం ఉత్పాదకశక్తి 3 మిలియన్ కిలోవాట్లకు మించివుంటుంది. నైవేలీ ఉష్ణ విద్యుత్ కేంద్రమూ, భాక్రా కుడిగట్టున వున్న జలవిద్యుత్ కేంద్రమూ ఒక్కొక్కటి 600వేల కిలోవాట్‌ల ఉత్పాదకశక్తి కలిగివున్నాయి. భారతదేశంలోని విద్యుదుత్పత్తి కేంద్రాలలో కెల్లా ఇదేపెద్దది. పత్రాతు విద్యుత్ కేంద్రం 400 వేల కిలోవాట్లను. మెట్టూర్ జలవిద్యుత్ కేంద్రం 224 వేల కిలోవాట్లను. ఓఖ్రావిద్యుత్ కేంద్రం 250 వేల కిలోవాట్లను, కోయ్నా విద్యుత్ కేంద్రం 200 వేలను వాట్లకిరా ఉత్పత్తి చేస్తాయి.

ఔషధ పరిశ్రమ

ఔషధ పరిశ్రమలో సోవియట్- భారత సహకారం మంచి ఫలితాలిస్తోంది: 1965 అక్టోబరు కాలంలో ముద్రాసులోని శస్త్ర పరికరాల కార్మాగారం పని ఆరంభించింది. ఉషీకేశ్‌లోని యాంటిబయాటిక్ మందుల కర్మాగారమూ, హైద్రాబాద్‌లోని సింథటిక్ డ్రగ్ కర్మాగారమూ కూడా త్వరలోనే పని ఆరంభిస్తాయి.

వ్యవసాయ రంగం

సోవియట్-భారత సహకారం వ్యవసాయ రంగంలో కూడ అభివృద్ధి చెందుతోంది- ఈ రంగంలో చంద్రప్రదమైన సహకారానికి ఇవ్వగల ఉదాహరణలలో ఒకటి రాజస్థాన్‌లోని సూరత్ ఘడ్‌లోని కేంద్ర యాంత్రిక వ్యవసాయ క్షేత్రం. అక్కడ ఎడారి స్థానంలో నేడు 30,000 ఎకరాలకు పైగా పంటచేలు వెలిశాయి. నీటి కొరత వున్నప్పటికీ కూడ అవి మంచి పంటలనిస్తున్నాయి. రాజస్థాన్ పంటకాలువ నీటిని సప్లయి చేయడం ప్రారంభిస్తే అక్కడి పంట రాలుబడి ఇంకా ఎక్కువ అవుతుంది.

1965 నవంబరు 25 వ తేదీన కుదుర్చుకోబడిన సోవియట్ - భారత ఒడంబడికననుసరించి మరో 5 ప్రభుత్వ విత్తన క్షేత్రాలకు కావలసిన వ్యవసాయ యంత్రాలనూ పరికరాలనూ ఉచితంగా ఇవ్వడానికి సోవియట్ యూనియన్ అంగీకరించింది ఈ క్షేత్రాలు ఒక్కొక్కటి 8 - 10 వేల ఎకరాల వైశాల్యం కలిగి వుంటాయి. ఇవిగాక అలాంటివే మరో 10 క్షేత్రాలకూ వ్యవసాయ యంత్రాలను అద్దెకిచ్చే 15 కేంద్రాలకూ కావలసిన యంత్రాలనూ అనుకూలమైన షరతులపై ఇచ్చే ప్రతిపాదన సోవియట్ భారత సంస్థలమధ్య పరిశీలనలో వుంది.

రైలుపెట్టెల నుండి విద్యుత్ వస్తువుల దొంగతనం

రు. 23¾ లక్షలు జరిగిందని రైల్వేల మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 28

1967-68 సంవత్సరంలో రైలు పెట్టెల నుండి విద్యుత్ తదితర యంత్ర పరికరాలు దాదాపు రు. 2353198 విలువ గలవి దొంగిలింపబడ్డాయని నేడు లోక్‌సభలో రైల్వేల మంత్రి శ్రీ పూనాచా ఒక ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

గూడ్సు బండ్లలోను, లగేజివ్యాన్, బ్రేక్‌వ్యాన్ నుండి రు. 288525 విలువగల వస్తువులు దొంగిలింపబడ్డాయి. ఇందులో బడీణ, పశ్చిమ రైల్వేలలో దొంగిలింపబడిన వస్తువులు లెక్కకు రాలేదు.

శ్రీ గోపాల్‌శాస్త్రి రాజీనామా ఆమోదం

బి. కె. డి. కార్యదర్శి

న్యూఢిల్లీ. నవంబరు 26

అఖిలభారతీయ క్రాంతిదళ్ కార్యదర్శి పదవికి శ్రీ ఎస్. గోపాల్‌శాస్త్రి చేసిన రాజీనామాను అధ్యక్షుడు శ్రీ మహామాయా ప్రసాద్‌సిన్హా ఆమోదించారు.

సభా హక్కులకు భంగకరమైన డిటెన్షన్

తన అరెస్టుపై లోక్‌సభలో శ్రీ మధులిమాయే ప్రసంగం

న్యూఢిల్లీ. నవంబరు 26

సుప్రీంకోర్టుచే తాత్కాలికంగా విడుదల చేయబడిన సంయుక్త సోషలిస్టుపార్టీసభ్యుడు శ్రీ మధులిమాయే, తీహారులోని లఖిసరాయిలో తన అరెస్టు, డిటెన్షన్ ఫలితంగా సభాహక్కులకు భంగం కలిగిందనీ, యీ విషయాన్ని సభాహక్కుల కమిటీకి నివేదించాలనీ స్పీకరును కోరారు.

ఈ సమస్యను తాను ప్రతిపక్ష సభ్యుడుగా లేవదీయటం లేదనీ, యీ సమస్య మొత్తం సభ్యులందరికీ. లోక్‌సభ అంతటికీ, వర్తిస్తుంది కాబట్టి దీన్ని పరిశీలించవలసి ఉందని శ్రీ మధులిమాయే చెప్పారు.

ఈ విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయాలు వచ్చేవరకూ వేచియుండటం మంచిదని లోక్‌సభ స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి రూలింగ్ యిచ్చారు.

ఈ సమస్య చాలా ముఖ్యమైనదనటంలో సందేహంలేదు. ఇది ఏదో ఒక పార్టీకీ, ప్రతిపక్షానికీ సంబంధించిన సమస్య మాత్రమేకాదు, వివిన్న రాజకీయపార్టీలకు చెందిన ప్రభుత్వాలు కేంద్రంలో ఏర్పడవచ్చు. ముఖ్యమైన యీ సమస్యకు సంకుచితమైన రాజకీయ రంగు పుయ్యకుండా దీన్ని గురించి శ్రద్ధగా ఆలోచించవలసి వుందని శ్రీ సంజీవ రెడ్డి చెప్పారు.

మానభంగంతో యువతి ఆత్మహత్య

అల్లూరు భూస్వామి యింటి యువకుల హద్దుమీరిన దుశ్చర్యలు

అల్లూరు, నవంబరు 28

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా అల్లూరు నెల్లూరు సంపూర్ణమ్మ అను 20 సంవత్సరాల పేద యువతి నవంబరు 19 వ తేదీ సాయంకాలం 6½ గంటలకు తన ఇంటి సమీపంలో వున్న బయటి భూమికి వెళ్ళినది. ఆమె కొరకై పొంచియున్న కిరాతక మూక ఆకస్మాత్తుగా ఆమెపైబడి నోరునొక్కి ప్రక్కనేయున్న మడుగు ప్రదేశమునకు ఎత్తుకపోయి బలవంతగా, చెరచి, జడకత్తిరించి హింసించినారు.

అంతట సంపూర్ణమ్మ తనశీలాన్నిపోగొట్టుకొని అవమానానికి గురై, నడవలేక నడస్తూ ఇంటిలోనికి ప్రవేశించి తనకు జరిగిన ఘోర దురంతాన్ని తన భర్తతో చెప్పినది. భరింపరాని ఆవేదనతో భర్త ఇంటిలోనుండి బయటకువచ్చినాడు.

తనకు జరిగిన అవమానానికి హింసకు కుమిలిపోతున్న సంపూర్ణమ్మ తన ఇంటిలోనే వున్న ఎండ్రిన్ త్రాగి రౌడీముఠా రాక్షసత్వానికి బలియైపోయినది.

సంపూర్ణమ్మ శీలాన్ని చెరచి, పశువులకన్నా మిగా హింసించినవారు నూకలపాటి శ్రీనివాసులురెడ్డి. బోడా చెంచురామయ్య కత్తుల రాధయ్య, యింకా మరికొందరు ఈ దుష్టత్యం చేశారని చెప్పబడుతున్నది.

ఈ రౌడీముఠా అల్లూరు గ్రామంలో ఇటీవల కాలంలో అనేకమంది యువతులను, దిక్కులేని అభాగ్యులను బలాత్కరించడం, హింసించడం, చెరచడం జడలు కత్తిరించడం లాంటి ఘటనలు జరిపి వున్నారు.

ఈ గ్రామంలో సినిమాకు, ఇతరత్రా పనులమీద బజార్లలో ప్రొద్దుగూకిన తరువాత స్త్రీలు తిరుగుటకు భయపడిపోతున్నారు.

ఈముఠాకు నాయకుడైన నూకలపాటి శ్రీనివాసులు రెడ్డి ఒక పెద్దభూస్వామికుటుంబీకుడు. రాజకీయ పలుకుబడి కలిగిన గ్రూపుకు చెందినవాడు అగుటచే ఇతనినాయకత్వాన జరుగుతున్న ఈ రౌడీల విజృంభణ దుశ్చర్యలను ప్రజలు అసహ్యించుకొంటూ చేసేదిలేక వున్నారు.

ఈ గ్రామంలో పోలీసు స్టేషను వుంటికూడ, వీరి అమానవ చర్యలు వారికి తెలిసికూడా పట్టించుకొనడం లేదు. కనీసం మందలించనిది కూడ లేదు. కనుకనే పై ఘటన జరిగిన తర్వాత సహించి పూరుకోలేని కొందరు గ్రామ యువకులు నేరుగా జిల్లా కలెక్టరు, యస్. పి. గార్లకు ఫోను ద్వారా తెలియజేశారు.

జిల్లా అధికార్లుతోక్కం పుచ్చుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్థానిక ప్రజలంతా సంపూర్ణమ్మ మరణానికి కారకులైన వారికి తీవ్రంగా శిక్షించాలని కోరుతున్నారు.

ఈ రౌడీముఠా బందువులు కేసును మాఫీ చేయించుటకు పెద్ద ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. స్థానిక సబ్ ఇనస్పెక్టరు ఈ కేసు విషయంలో భూస్వాముల వత్తిడికి లొంగిపోతాడని ప్రజలు అనుకుంటున్నారు.

రాజమండ్రి ఇస్కస్ మహాసభలకు విదేశీ ప్రముఖులు

హైదరాబాద్, నవంబరు 26

నవంబరు 30, డిసెంబరు 1 వ తేదీల్లో రాజమండ్రిలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ ఇస్కస్ అరవ మహాసభలలో తెలుగు భాషావేత్త అయిన రవ్వన్‌మహిళ శ్రీమతి లిడియా స్మిర్నోవా పాల్గొంటారని ప్రదేశ్ ఇస్కస్ కార్యదర్శి తెలియజేస్తున్నారు.

శ్రీమతి స్మిర్నోవా, డాక్టర్ కె. సీతారామయ్య, డాక్టర్ ఉప్పల లక్ష్మణరావుల వద్ద అయిదేళ్ళ పాటు తెలుగు భాషాభ్యాసం చేశారు. తెలుగు భాషలోని అనన్యదాయకమైన అనేక వ్యాసాలను ఆమె రవ్వన్ భాషలోకి అనువదించారు. ప్రస్తుతం ఆమె మాస్కో రేడియో కేంద్రంలోని తెలుగుభాషా ప్రసార విభాగంలో కార్యక్రమాల అనౌన్సరుగా పని చేస్తున్నారు.

ఒక ప్రశ్నకు జవాబిస్తూ తనకు ఇంగ్లీషు వచ్చునని. అయితే. తాను ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నన్ని రోజులూ తెలుగులోనే మాట్లాడుతానని ఆమె జవాబిచ్చారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని రవ్వన్ భాషావిభాగాధిపతి వి. జి. బుడాయ్‌కూడా రాజమండ్రి ఇస్కస్ మహాసభకు హాజరవుతున్నారు. ఆయన బైలోరష్యన్ రిపబ్లిక్కుకు చెందిన మిన్స్క్ పట్టణానికి చెందినవాడు.

6 వ ప్రదేశ్ ఇస్కస్ మహాసభలో ఆంధ్రస్వదేశ లలితకళా అకాడమీ కార్యదర్శి, అనేక అభ్యుదయకర కార్యక్రమాలాలతో సంబంధాలు కలిగిన శ్రీ ఎల్. ఎస్. గుప్తా ప్రారంభోపన్యాసం చేస్తారు, 'గోర్కీ, గురజాడ, వీరేశలింగం, చిలకమర్తి' రచనలపై జరిగే సదస్సులోకూడా ఆయన పాల్గొంటారు.

ప్రముఖ తెలుగు సినీ నటుడు శ్రీ కె. జగ్గయ్య డిసెంబరు 1 వ తేదీన రాజమండ్రి ఇస్కస్ మహాసభలో పాల్గొంటారు, ప్రసంగిస్తారు.

సోవియట్ ఆర్థిక సంబంధాల కమిటీ అధ్యక్షుని రాక

మాస్కో. నవంబరు 26

విదేశాలలో ఆర్థికసంబంధాలు పెట్టుకొనే సోవియట్ స్టేట్ కమిటీ అధ్యక్షులు స్కాచ్‌కోవ్ నేడు భారత వర్యటనకు బయలుదేరి వెళ్ళారు.

పారిశ్రామిక అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆహ్వానము అడ్డారా పూర్వక పర్యటనకు ఆహ్వానించింది.

వరికోత ద్వారా కమ్యూనిస్టు పార్టీకి నిధి సేకరణ

రాష్ట్రంలో పలుప్రాంతాల్లో

పల్లపల్లి, నవంబరు 27

దివిలాలూకా పెదకాకేపల్లి గ్రామ వ్యవసాయ కార్మిక స్త్రీ, పురుషులు 48 మంది హరిజనవాడమండి ఎర్రజండాలు బీ బూని ఎర్రజండా జిందాబాద్, కష్టజీవు లందరూ ఏకంకావాలని, నినాదాలు యిచ్చుకుంటూ నవంబరు 20 న గ్రామం మధ్యగా వూరేగింపుగా బయలుదేరివెళ్లి య. 4.25 సెంట్లు వరికోసినారు. మరొకరోజున పై కోతకోసిన పొలం. కట్టెవేతకూడావేసి, వచ్చేమొత్తం రు. 170.00 వ్యవసాయకార్మిక సంఘానికి, నిధిగానమర్పించుటకు నిర్ణయించుకున్నారు.

ఈ కృషికి గ్రామములోని బాధ్యులైన శ్రీ గండు పెదవెంకటేశ్వర్లు, శ్రీ నర్రా వెంకటేశ్వర్లు, శ్రీ పురిటిగడ్డ చిట్టియ్య, శ్రీ అనవర్తి సునందరావు నాయకత్వం వహించారు.

ఈ గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ గత జనరల్ ఎన్నికల నాటినుండి స్థిరపడింది. కాని గ్రామంలోని పెత్తందార్లు గ్రామంలో ఎర్రజండా ఎగుర్చుటను సహింపలేక గత 6, 7 మాసాలుగా పేదప్రజలకు ముఖ్యంగా హరిజనులపై అనేక రకాలయిన దౌర్జన్యాలు, తప్పుడు కేసులు బనాయించి భీతావాహం కలిగించి గ్రామంలో కమ్యూనిస్టుపార్టీని, ఎర్రజండాను లేకుండా చేయాలని తీవ్రమైన నిర్బంధకాండ నిత్యం కొనసాగిస్తున్నారు.

కాని పేదప్రజలు ధైర్యం చిక్కబట్టుకొని చెక్కు చెదరకుండా నిలబడి నిత్యమూ శత్రువు కొనసాగించే కుట్రలను తట్టుకుంటూ ఎర్రజండాపీడను పార్టీని నిలబెట్టుటకు కృషిచేస్తున్నారు.

నిడుమోలులో

దివి తాలూకా నిడుమోలు గ్రామంలో. రైతులు వ్యవసాయ కార్మికులు 70 మంది స్త్రీ పురుషులు. ఎర్రజండాలతో కమ్యూనిస్టు పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు యిచ్చుకుంటూ ఊరేగింపుగా బయలుదేరినవంబరు 3వ తేదీన4.80 సెంట్లు వరికోసి తద్వారా వచ్చిన రు. 100.00 తాలూకా కమ్యూనిస్టు పార్టీకి నిధిగా పంపారు.

ఈ కార్యక్రమానికి తాలూకా కౌన్సిల్ సభ్యుడు శ్రీ కుందేటి లక్ష్మయ్య నాయకత్వం వహించారు.

అమలాపురం తాలూకాలో

తూర్పుగోదావరిజిల్లా అమలాపురం తాలూకా అంబాజీపేటలో ఈ నెల 22 న వ్యవసాయ కార్మిక సంఘనిధికిగాను 10 మంది స్త్రీలతోసహా 50మంది వ్యవసాయ కార్మికులు 3 ఎకరములు వరికోత కోశారు. 'కమ్యూనిస్టుపార్టీ కిజై: వ్యవసాయ కార్మిక సంఘం వర్ధిల్లాలి' మున్నగు నినాదాలతో ఉత్సాహ పూరిత వాతావరణంలో కోత కార్యక్రమం కొనసాగింది.

ఈ కార్యక్రమం గణనీయమైన ప్రభావం కల్గించినట్లు ఆశించబడుతుంది. తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీయుతులు నేలపూడి సూరన్న, పండు సూర్యారావు, ములపర్తి వెంకన్న, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి, సమితి సభ్యుడు శ్రీ కుడుపూడి వెంకటరెడ్డి నాయకత్వం వహించారు.

ఈ కార్యక్రమం జయప్రదంచేయడంలో నాగబత్తులవారిపాలెం యువకులు ఆదర్శంగా కృషిసల్పారు. పితానివారిపాలెం యువకుడు శ్రీ పితాని ఆనందరావును నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

అంతకు క్రితం రాత్రి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి వెంటరాగా వ్యవసాయ కార్మికపేటలో ప్రచారం జరిగింది.

భద్రాచలం డివిజన్‌లో

భద్రాచలం డివిజన్ గొర్రెదేవిపేట ఏరియా కమ్యూనిస్టు. వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తల జనరల్‌బాడీ సమావేశము ఇటీవల జరిగింది. శ్రీ నూపా బొజ్జ అధ్యక్షత వహించారు.

32 మంది కార్యకర్తలు హాజరయినారు. గొర్రెదేవిపేట ప్రాంతంలో శ్రమ దానం ద్వారా 18బస్తాల ధాన్యం పూర్తిచేసి.డివిజన్ కమ్యూనిస్టు సమితికి యివ్వాలని తీర్మానించారు.

భద్ర ప్రాంతీయ కమ్యూనిస్టు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తల జనరల్‌బాడీ సమావేశము అన్నయ్య అధ్యక్షతన నవంబరు 17న జరిగినది. 54 మంది కార్యకర్తలు హాజరయినారు. ఈ ప్రాంతంలో వరికోత శ్రమదానంద్వారా, 12 బస్తాల ధాన్యం

కేరళ పోలీసు స్టేషన్లపై దాడులు

అతివాద దుందుడుకు సిద్ధాంత దుష్ప్రభావం

— శ్రీ చండ్ర రాజేశ్వరరావు ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 26

మావో పతాకచ్ఛాయల్లో దేశంలో ప్రచారంలోనున్న అతివాద సిద్ధాంతాల ఫలితాలే కేరళ పోలీసు స్టేషన్లపై దాడులకు పురికొల్పాయని అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడు యిక్కడ విడుదలచేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈసిద్ధాంత ప్రచారకులు చారిత్రాత్మకమైన క్యూబా విప్లవాన్ని సరిగా అర్థం చేసుకోక తప్పుడు పద్ధతుల్లో ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు.

అతి ప్రమాదకరమైన ఈ అతివాద సిద్ధాంతాల ప్రచారాన్ని అపు చేయవలసిన అవసరాన్ని ఆయన తెలుపుతూ అభివృద్ధి నిరోధకుల ఘాతుకాలను ఎదుర్కొనేందుకు సమన్వయతం కావాలని కమ్యూనిస్టు సభ్యులందరినీ ఆయన కోరారు.

అభివృద్ధినిరోధకులకు చొరవ

పోలీసు స్టేషన్లపై జరిగిన ఈ అవాంఛనీయమైన ఘటనలను పురస్కరించుకొని కాంగ్రెస్, జనసంఘ తదితర అభివృద్ధి నిరోధక శక్తులు ఐక్యసంఘటనగా ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నాయనీ, ఈ సందర్భాన్ని పూర్తిగా వినియోగించుకొని కమ్యూనిస్టు ఉద్యమాన్ని అప్రతిష్టపాలైనే, రాష్ట్ర వ్యవహారాల్లో కేంద్రం జోక్యానికి ఒక సాకు చూపెడుతున్నాయని ఆయన అన్నారు.

ఈ అవాంఛనీయమైన దాడులను కేరళ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీ లేకాక "నక్సల్‌బరీ వాదులు"గా చెలామణీ అవుతున్న కేరళ రివల్యూషనరీ కమ్యూనిస్టులు, శ్రీ కె. సి. ఆర్. గోపాలన్ మొదలైన వారు ఖండించారని శ్రీ రాజేశ్వరరావు చెప్పారు.

దాడుల వెనుక నిగూఢ హస్తాలు

ఈ దాడుల వెనుక అమెరికా గూఢచారి శాఖ లేదా కేంద్ర నేరపరిశోధకశాఖ హస్తం వున్నదనీ, ఏది ఏమైనప్పటికీ ఈ దాడులు అతివాద సిద్ధాంతాల ప్రచారం, ప్రయోగ ఫలితాలేనని ఆయన స్పష్టపరిచారు.

అటువంటి బూటకపు విప్లవ, అరాచక వాదుల దుర్యలవల్ల ప్రజా వుద్యమాలు నిర్మింపబడవనీ, సరియైన ప్రజావుద్యమాన్ని అణచేందుకు అభివృద్ధి నిరోధకులకు ఈ చర్యలు తోడ్పడగలవని ఆయన చెప్పారు.

తెలంగాణాలో ఆంధ్ర ప్రాంత ఉద్యోగుల సమస్య

హైదరాబాద్, నవంబరు 26

తెలంగాణా ప్రాంత వాసులకు కేటాయింపబడిన అనేక ఉద్యోగస్థానాల్లో ఉన్న ఆంధ్ర ప్రాంతీయుల సమస్యపై నడికడ్డ ఆంధ్ర ముఖ్యమంత్రి యింట్లో నాలుగు గంటలపాటు జరిగిన సమావేశంలో కొన్ని అంగీకృత నిర్ణయాలు తీసుకొనబడ్డాయి.

సమావేశానంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి యీ నిర్ణయాలు ఉచిత సమయంలో వెల్లడింపబడతాయని చెప్పారు. ఈ సమావేశానికి మంత్రివర్గ సభ్యులు, ముఖ్యంగా తెలంగాణా ప్రాంత మంత్రులు, వివిధ శాసనసభా పార్టీల నాయకులు, ప్రముఖులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, యితర ఉన్నతాధికారులు హాజరయారు.

తెలంగాణా వారికి కేటాయింపబడిన 2800 ఉద్యోగాలు ఆంధ్ర ప్రాంతీయులతో నింపబడ్డాయని రెవెన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజు నిన్న రాష్ట్ర శాసనసభలో చెప్పారు

రాష్ట్ర వ్యవసాయ మంత్రి ఆవేదన?

హైదరాబాదు, నవంబరు 26

"నోటి దురుసు" తనానికి పేరుబడ్డ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఏ. తిమ్మారెడ్డి తనను పాండవులతోనూ, రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ వున్న అధికారులను కౌరవులతోనూ పోల్చుచున్నారు.

యిక్కడ జరిగిన ట్రాక్టరు యజమానుల సమావేశంలో మాట్లాడుతూ ఒకవైపు ట్రాక్టర్ల విడిభాగాలు, పైర్లు కొరకకుండా నానా యిబ్బందులు ఎదురుతున్న సమయంలో అప్పులు చెల్లించనందుకు అధికారులు ఆస్తులను వేలం వేస్తున్నారని ఆయన అన్నారు.

అనాదయైన వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధిపతిగా తాను ద్రౌపది వస్త్రాపహరణం జరిగినపుడు పాండవుల మాదిరిగా అసహాయ స్థితిలో చూస్తూ వుండటం జరుగుతున్నదని అన్నారు.

ప్రజా ప్రతినిధిగా వుండి ప్రజలకు ఎమీ మంచిచేయలేక పోతున్నానని ఒక ప్రక్క, మరోప్రక్క ప్రభుత్వ విధానాలను అమలు పరచినపో ప్రభుత్వాధికారి నౌతానని మరోప్రక్క ఈ రెండు సమస్యల మధ్య సతమత మౌతున్నట్టు ఆయన నియంత్రాహాన్ని వ్యక్తంచేశారు.

రుమేనియాలో వార్సా రాజ్యాల సేనలేవీ లేవు

రుమేనియా రాయబారి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 26

రుమేనియాలోగాని, రుమేనియాకు సరిహద్దుల్లోగాని వార్సా రాజ్యాల సైన్యాలున్నాయని ప్రచారమవుతున్న వుకార్లు శుద్ధ అబద్ధమని భారతదేశంలోని రుమేనియన్ రాయబారి అరెల్ అర్కెలీనూ నేడిక్కడ చెప్పారు.

రుమేనియా సేనలు, యితర వార్సా రాజ్యాల సేనలు కలసి సంయుక్తంగా విన్యాసాలు జరుపుతున్నాయన్నవార్తలుకూడా నిరాధారమైన వుకార్లేనని విలేకరులతో ఆయన చెప్పారు.

1958 లో ఆఖరి సోవియట్ సైనిక దళాలు తన దేశాన్ని విడిచిపోయాక యీనాటి వరకు ఏ విదేశీ సైన్యమూ తన దేశంలో ప్రవేశించలేదని ఆయన వివరించారు.

పెద్ద నగరాల్లో భూగర్భ రైల్వేల ఏర్పాటుకు సర్వే

న్యూఢిల్లీ, నవంబరు 26

మెట్రోపాలిటన్ పట్టణాలైన కలకత్తా, బొంబాయి, మద్రాసు, ఢిల్లీలలో భూగర్భ రైల్వేల ఏర్పాటును త్వరలో సర్వే జరుగుతుందని నేడు లోక్‌సభలో రైల్వేల స్టేట్ మంత్రి శ్రీ పరిమళ్ ఘోష్ సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

దీనిపై ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన కమిటీ తాత్కాలిక నివేదికను సమర్పించిందనీ, తుది నివేదిక కొరకు చూస్తున్నామని ఆయన అన్నారు.

కలకత్తాలో సర్క్యులర్ రైల్వేల ఏర్పాటులో జరుగుతున్న జాప్యాన్ని శ్రీ యుతులు ఇంద్రజిత్ గుప్తా, బేనిశంకర్ ప్రభృతులు తీవ్రంగా విమర్శించారు.

పట్టణాల్లో ప్రయాణీకుల సంఖ్య బాగా పెరిగిపోయిందని ప్రభుత్వం ఈ విషయాన్ని శ్రద్ధగా పరిశీలిస్తున్నదని మంత్రి చెప్పారు.

ప్రజాసేవ ముసుగులో దుర్వినియోగం

హైదరాబాద్, నవంబరు 26

నేటి శాసనసభ్యత్వోత్తరాల సమయంలో ప్రజాసేవ ముసుగులో జరుగుతున్న దుర్వినియోగాలు బయటికి వచ్చాయి

- హైదరాబాదులోని ఒక ప్రయివేటు హైస్కూలు కార్యదర్శి విద్యార్థులకు మంజూరు అయిన రు. 11,290 లు స్వాహా చేశారు.
- జనగాం సహకార మార్కెటింగ్ సొసైటీ మాజీ అధ్యక్షులు రు.16,777 లు దుర్వినియోగం చేశారు.
- శ్రీకాకుళం అర్బన్ బ్యాంకు కార్యదర్శి రు. 30,000 బ్యాంకు ఫండులను కాజేసి పరారీలో వున్నాడు.
- పంగారెడ్డి మార్కెటింగ్ సొసైటీ మాజీ అధ్యక్షులు, మరి కొందరు పెద్ద మొత్తాలను కాజేసినట్టు భావించబడుతోంది. చిట్టా ప్రకారం రు. 73075లకు వారిపై దావా వేయబడింది.

ఇటువంటి దుర్వినియోగాలను అరికట్టేందుకు ఇకముందు నాలుగైదు సంవత్సరాల కొకమారు కాకుండా ప్రతి సంవత్సరం అన్ని సొసైటీల లెక్కలను తనిఖీ చేస్తామని మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి చెప్పారు.

నాల్గవ ప్రణాళిక పరిమితిపై కేంద్ర మంత్రివర్గ అనిశ్చిత స్థితి

న్యూఢిల్లీ, నవంబరు 26

నాల్గవ పంచవర్ష ప్రణాళిక స్వరూప, పరిమాణాలను గురించి, కేంద్ర మంత్రివర్గం నేడు మరో రెండు గంటలపాటు చర్చ జరిపిన పిమ్మట కూడా, ఏకాభిప్రాయానికి రాలేకపోయింది.

వనరుల సేకరణ సమస్యను కూడా మంత్రివర్గం చర్చించింది.

ప్రణాళికాసంఘం తయారుచేసిన ఒక అంచనాసుబట్టి ప్రభుత్వరంగ పెట్టుబడులు రు. 15 వేల కోట్లు, ప్రైవేటు రంగంలో అవి రు. 10 వేల కోట్లు ఉంటాయి.

రక్షణ వ్యయాన్ని పెంచవలసిన దృష్ట్యా ప్రభుత్వరంగ వ్యయాన్ని తప్పనిసరిగా తగ్గించవలసి రావచ్చునని ఉపప్రధాని శ్రీ మురార్జీ చెప్పారు.

నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రభుత్వ రంగానికి కావలసిన మరో రు. 2,500 కోట్లను ఏ వనరులద్వారా సేకరించాలో తోచడంలేదని శ్రీ మురార్జీ అన్నారు.

ఈ సమావేశానికి ప్రణాళికా సంఘాధ్యక్షుడు శ్రీ డి. ఆర్. గాడ్గిల్‌కూడా హాజరయ్యారు.

ఆహారపదార్థాల దిగుమతుల నెంతవరకు తగ్గించవచ్చు, అలాచేస్తే మిగిలే విదేశీమారక ద్రవ్యం యితరఅభివృద్ధికర కార్యక్రమాలకు వేటికి వినియోగించుకో వచ్చునన్నవిషయాలు చర్చకు వచ్చాయి.

మంత్రివర్గ సభ్యులతో ప్రధాని సమాలోచనలు

కొందరు మంత్రివర్గ సభ్యులతో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేటి సాయంత్రం గంటన్నర సేపు చర్చలు జరిపారు.

ఆర్థిక పరిస్థితిని గురించి చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.

టీ పాత్రలో బొద్దింకలు

న్యూఢిల్లీ, నవంబరు 26

రైళ్ళలో ఫలహారాలు సరఫరాచేసే శాఖ పని తీరుపై నేడు లోక్‌సభలో తీవ్ర విమర్శ జరిగింది.

తాను ప్రయాణం చేస్తున్న సందర్భంలో టీ. పాత్రలోబొద్దింక కూడా వచ్చిందని ఒక స్వతంత్ర సభ్యుడు రైల్వేశాఖ మంత్రికి చెప్పారు.

ఈ శాఖ సప్లయిచేస్తున్న ఆహారం కూడా కడుఘోరంగా వుంటున్నదని సభ్యులు ఫిర్యాదు చేశారు.

పార్లమెంటు భవనానికి మంచి ఆహారాన్ని సరఫరా చేస్తున్న రైల్వే క్యాటరింగ్ సర్వీసు ప్రయాణీకులకు ఎందుకు మంచి ఆహారాన్ని అందించడంలేదని శ్రీ ఎస్.-ఎం. బెనర్జీ ప్రశ్నించారు.

అందుకు మంత్రి పరిమళ్ ఘోష్ ప్రయాణం చేసే సందర్భంలోనూ, ఒక చోట స్థిరంగావున్న ప్రదేశంలో సరఫరా చేసే ఆహారంలో లేదా వుంటుందని సమర్థించారు.

రాష్ట్రాల కిరోసిన్ కోటా హెచ్చింపు

న్యూఢిల్లీ, నవంబరు 26

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలకు ఇచ్చే కిరోసిన్ కోటాను డిసెంబరు 1 నుండి మరొక 10,000 టన్నులు పెంచుతారు. ఈ సంవత్సరంలో రాష్ట్రాల కోటాను పెంచటం ఇది రెండవసారి.

ఈ సంవత్సరంలో ఇప్పటికే కిరోసిన్ ఉత్పత్తి కిలక్షల టన్నుల మేరకు పెరిగింది. ఉత్పత్తులు ప్రధానంగా కొచ్చిన్ నూనె శుద్ధి కర్మాగారంలోనే పెరిగినాయి.

అయినా కిరోసిన్ ఉత్పత్తిని దుర్వినియోగపరచకుండా చూడవలసిందిగా కేంద్రం రాష్ట్రాలను కోరింది. అందరికీ కిరోసిన్‌ను సమానంగా పంచవలసిందిగా కేంద్రం కోరింది.

ఖాళీ ఇళ్ళను టాక్సీ పనివారు ఆక్రమించే స్థితి

బొంబాయి టాక్సీ పనివారి సంఘ కార్యదర్శి వెల్లడి

బొంబాయి, నవంబరు 26

వచ్చే 15 రోజులలోను బొంబాయిలోని టాక్సీ పనివారి ఇండ్ల కొరతను మహారాష్ట్ర ప్రభుత్వం తీర్చకపోతే, బొంబాయి పోర్టు ఏరియాలో ఖాళీ ఇళ్ళను ఆక్రమిస్తారు.

బొంబాయి టాక్సీమెన్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. హెచ్. బాజీ పై అంశాన్ని నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

బొంబాయిలోని 25,000 మంది టాక్సీ పనివారు ఇళ్ళు లభించక పడుతున్న అగచాట్లను, హౌసింగ్ మంత్రి శ్రీ వై. బి. మోహితే కేక ఒక మెమొరాండంలో తెలియజేశాం. టాక్సీ పనివారు యిప్పటికే, గుడిసెల లోను, గారేజీలలోను, గుర్రాల శాలలలోను, చివరికి కాలిబాటలపైన నివాసం ఏర్పరచుకోవలసి వచ్చిందని ఆయన అన్నారు.

పారిశ్రామిక కార్మికుల ఇళ్ళ సమస్యతో బాటుగానే, టాక్సీ పనివారి ఇళ్ళ సమస్యను కూడా పరిశీలించవలసి వుందనీ, మహారాష్ట్ర హౌసింగ్ బోర్డు టాక్సీ పనివారికి గృహవసతి కల్పించాల్సివుందనీ అన్నారు.

టాక్సీ పని పారికి ప్రత్యేక సహకార గృహనిర్మాణ పథకాన్ని రూపొందించాలనీ, అందుకు అవసరమైన డబ్బు స్థలాలను ప్రభుత్వం యివ్వాలనీ మెమొరాండంలో సూచించారు.

ఫ్రాన్స్ అణ్వస్త్ర పరీక్షలకు స్వస్తి

సైనిక బడ్జెట్‌లో కోత ఫలితం

పారిస్, నవంబరు 26

పసిఫిక్ సముద్రంలో వచ్చే ఏడాది చేయతలపెట్టిన అణ్వస్త్ర ప్రయోగాలను ఫ్రాన్స్ విరమించుకున్నది. సూపర్ సానిక్ రవాణా విమానాలపై పెట్టదలచిన పెట్టుబడిని కూడా తగ్గించాలని నిర్ణయించింది.

ఫ్రాంక్ విలువ రక్షించుకునే కార్యక్రమంలో భాగంగా డిగోల్ ప్రభుత్వం ఈ నిర్ణయాలు చేసింది.

సైనిక వ్యవహారాలపాటు, వచ్చే ఏడాది బడ్జెట్లో సివిల్ వ్యవహారాల్లో కూడా గణనీయమైన కోత వుంటుందని ప్రధాని మ్యుర్విల్లీ నేడు జాతీయ శాసన సభలో ప్రకటించారు.

ఈ రెండు పద్దులక్రింద పెట్టే కోత వివరాలను మ్యుర్విల్లీ నేడు ప్రకటించారు.

బ్రిటన్-ఫ్రాన్స్‌లు కలిసి సూపర్ సానిక్ రవాణా విమానాలను నడపాలని భావించాయి. ఫ్రాన్స్ చేసిన ఈ నిర్ణయంవల్ల ఆ పథకం చాలా వెనుకకు పోతుంది.

వేతనాలపై విధించే పన్నును 4.25 శాతాన్నితగ్గించి ఆస్తిపన్నులు పెంచుతానని మ్యుర్విల్లీ అన్నారు.

రైల్వేలు రవాణా రేట్లను డిసెంబరు నుండి 6.2 శాతం పెంచుతాయి. హైటెన్షన్ విద్యుత్ సప్లయి రేట్లు 4.8 శాతం పెరుగుతాయి.

4 వ ప్రణాళికా కాలంలో రెండున్యూస్‌ప్రింట్ మిల్లులు

న్యూఢిల్లీ, నవంబరు 26

నాల్గవ ప్రణాళికా కాలంలో ఏటా 75వేల టన్నుల, 60 వేల టన్నుల న్యూస్‌ప్రింట్ ఉత్పత్తి చేయగల రెండు న్యూస్ ప్రింటు మిల్లులను. ఒకదాన్ని ప్రభుత్వరంగంలోనూ, రెండవ దాన్ని ప్రైవేటు రంగంలోనూ, ఏర్పరచాలనే ప్రతిపాదనవుంది.

ఈ విషయాన్ని లోక్‌సభలో నేడు పారిశ్రామికాభివృద్ధి మంత్రి భ్రాతమూలక సమాధానంలో తెలియపరిచారు.

గ్రామాలలో వెనుకబడిపోయిన విద్య

మహారాష్ట్ర శాసనమండలిలో శ్వేత పత్రంపై విమర్శలు

నాగపూర్- నవంబర్ 26

పట్టణ ప్రాంతాలలో కంటే గ్రామీణ ప్రాంతాలలో విద్య చాలా వెనకబడిపోతున్నదనీ, అన్ని ప్రాంతాలలోనూ అందరికీ సమానవిద్యావకాశాలు కల్పించాలనే సూత్రం అమలు జరిపేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి జరపాల్సిన అవసరం వుందనీ, శ్వేత పత్రంపై విమర్శలో తెలియజేయబడింది.

మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన శ్వేతపత్రంపై నేడు రెండవరోజు చర్చలో శాసనమండలిలోమాట్లాడినవక్తలు సభ్యులు పై అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్వేత పత్రంపై విద్యామంత్రి ప్రవేశపెట్టిన అదికాస తీర్మానంపై నిన్న చర్చ ప్రారంభమైంది.

విద్యకు అవరోధమైన ప్రాథమిక విద్యకు అన్ని అవకాశాలతో పాటు నిధులను కూడా ఏర్పాటు చెయ్యాలని శ్రీ ఎస్. ఎ. పింథే(కాం) అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక విద్యపై ప్రధానంగా పరిశీలన జరపాల్సిన అవసరం కలదని అన్నారు.

నైపుణ్యంగల వ్యక్తులను ఉపాధ్యాయ వృత్తికి ఆకర్షించేందుకు, విద్యాప్రమాణాలను పెంచేందుకు ప్రోత్సాహక పద్ధతులను ప్రవేశపెట్టాలని చెప్పారు.

'అధికార నిర్వహణతోబాటు ఆందోళన' ప్రారంభించిన ఘనత కాంగ్రెస్‌దే

తెల్లిచెరీ ఘటనలను ఖండిస్తూ, కాంగ్రెస్ శాసన సభ్యులకు శ్రీ నంబూద్రిపాద్ జవాబు

తిరువనంతపురం, నవంబరు 20

'అధికార నిర్వహణతోబాటు ఆందోళన' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఘనత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకే దక్కుతుందని, తనకు కాదనీ కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ రాష్ట్ర శాసనసభలో నేడు చెప్పారు.

తెల్లిచెరి సంఘటనలో అత్యాచారాలకు పూనుకున్న వారందరి పైనా, వారే పార్టీకి చెందిన వారైనా కఠినచర్యలు తీసుకోబడతాయని కూడా ఆయన చెప్పారు.

కేరళ శాసనసభలోని కాంగ్రెస్ పక్షనాయకుడు శ్రీ కె. కరుణాకరన్ ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానంపై జరిగిన రెండు గంటల చర్చకు జవాబిస్తూ, కేరళ ముఖ్యమంత్రి యీ విషయం చెప్పారు.

ప్రస్తుత ప్రధాని కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్న 1957-59 దశలో ప్రారంభించిన యీ కార్యక్రమాన్ని 1967 లో కూడా కొనసాగించిన విషయాన్ని చరిత్రయే రుజువు చేసింది. వివిధ కాంగ్రెసేతర ప్రభుత్వాలకు యీదశలో ఏమి జరిగినదో అందరికీ తెలిసిన విషయమే నని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

తెల్లిచెరి సంఘటనలకు బాధ్యులైనవారిపై వారేపార్టీకి చెందినవారైనా కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు శాసనసభా కాంగ్రెస్‌పక్ష నాయకుడైన శ్రీ కె. కరుణాకరన్ తెల్లిచెరిఘటనపై చేసిన విమర్శకు జవాబుగా ముఖ్యమంత్రి పై విధంగా చెప్పారు.

తెల్లిచెరి ఘటనలకు బాధ్యులైన వారిలో ముఖ్యమంత్రి స్వంత పార్టీకి చెందిన సభ్యులు కూడా ఉన్నారనీ, తనకు పార్లమెంటరీ కార్యక్రమంలో విశ్వాసంలేదని, ప్రభుత్వాన్ని విప్లవాన్ని త్వరితం చెయ్యటానికి వినియోగించుకొంటామని రెవెన్యూ మంత్రి శ్రీమతి గౌరి అన్నదనీ శ్రీ కరుణాకరన్ ఆరోపించారు. ముఖ్యమంత్రి నుండి హోంశాఖను తప్పించి మరొకరికి ఆ శాఖను అప్పగించాలని కూడా ప్రతిపక్ష సభ్యులు కోరారు.

1967 లో సాధారణఎన్నికలు జరిగిన వెంటనే, ప్రధానమంత్రి ఇందిరాగాంధి కాంగ్రెసేతర ముఖ్యమంత్రులందరితో బాటు తనకుకూడా ఒక టెలిగ్రాం ఇస్తూ తన ప్రభుత్వానికి కేంద్రం సహకారం అందజేస్తుందని తెలియజేసిందనీ, అపుడు వాగ్దానాన్ని అమలుపరుచుటైన తాను నమ్మ నని, సభ్యుల నవ్వులమధ్య శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

కేంద్రంలో కాంగ్రెస్ పరిపాలనసాగిస్తూ కేరళలో యిటువంటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ ఎస్.సంపల్లి గోవిందమీనన్ నాగిచినది రెచ్చగొట్టే ఆందోళన కాక వేరు కాదని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు. తాము రాష్ట్రంలో పరిపాలన సాగిస్తూ, కేంద్రంపై ఆందోళన చేస్తున్నామనీ, యీ రెండింటిలో లేదా ఏమిటో సెలవిమ్మనీ ప్రతిపక్షాలవారు సవాలు చేశారు.

ఐక్యసంఘటన పార్టీలకు చెందిన సభ్యులందరూ కేంద్ర న్యాయాశాఖామంత్రి శ్రీ గోవిందమీనన్ తన్నిన కుట్రలోని భాగమే కేరళలోని యీ అల్లర్లని వాదించారు. కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూల ప్రయోగపడుతుందనే లక్ష్యమనికూడ వారు ఆరోపించారు.

మార్క్సిస్టుపార్టీ సభ్యుడు శ్రీ చాక్కున్ మూప్పర్ కేంద్రన్యాయశాఖ మంత్రి గోవిందమీనన్‌కు, చవాన్ గారి పోలీసుశాఖకు యీ కుట్రలో భాగముందని ఆరోపించారు.

పోలీసు స్టేషన్లపై ఉగ్రవాదుల దాడులను కేరళ మార్క్సిస్టుపార్టీ తన పాలఘాట్ సమావేశంలో విస్పష్టంగా ఖండించింది. ఉగ్రవాదులు నక్సల్‌బరీ ఉద్యమానికి పట్టిన గతేమిటోగుర్తించాలి తెల్లిచెరిసంఘటనలపైన ఐక్యసంఘటనప్రభుత్వాన్నికూల్చాలనుకున్నవారికి జరిగిన కుట్రలపైన విచారణ జరపటానికి ఒక సంఘాన్ని నియమించాలని శ్రీ చాక్కున్ మీనన్ కోరారు.

ఐక్యసంఘటనలోని ఏ ఒక్క పార్టీకి తెల్లిచెరీ సంఘటనలతో సంబంధం లేదనీ, ఆ మాటకు వస్తే విమోచనోద్యమం లేవదీస్తామని బెదిరించిన కేరళ తిరుగుబాటు కాంగ్రెస్‌కు, రెచ్చగొడుతున్న కేంద్ర న్యాయమంత్రికీ, యీ కుట్రలో ఎక్కువ భాగస్వామ్యముందని భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ పి. రవీంద్రన్ వాదించారు.

కేరళ కుట్రలో కేంద్ర పోలీసు అధికారుల అదృశ్యహస్తం ఉందని ముస్లింలీగ్ సభ్యుడు శ్రీ మొయిద్దీన్ కుట్టిహాజీ ఆరోపించారు.

కేరళలో పోలీసు దళాల పెంపు

తిరువనంతపురం, నవంబరు 26

పూర్వపు మలబారు స్పెషల్ పోలీసు దళానికీ, ప్రత్యేక సాయుధ పోలీసు దళానికీ చెందిన వారితో రాష్ట్ర పోలీసు దళాన్ని బలపరచాలని కూడా కేరళ మంత్రి వర్గం నిర్ణయించింది. సాయుధ దాడులను ప్రతిఘటించేందుకుగాను రాష్ట్రంలోని పోలీసు స్టేషన్లను, యితర కేంద్రాలను పటిష్టం చెయ్యాలని కూడ వారు తీర్మానించుకున్నారు.

కేరళలోని పూల్పల్లి పోలీసు స్టేషనుపై నవంబరు 24 న ఉగ్రవాదులు జరిపిన సాయుధ దాడిలో మరణించిన శ్రీ కుంజి కృష్ణన్ అనే పోలీసుకుటుంబానికి రు. 5 వేల ధన సహాయం చెయ్యాలని కేరళ శాసనసభ నేడు తీర్మానించింది.

సోమాలి అధ్యక్షుడు మద్రాసు రాక

మద్రాసు, నవంబర్ 26

సోమాలి అధ్యక్షుడు డా॥ షేర్‌మార్క్ యీ రోజు ఉదయం మద్రాసు చేరుకున్నారు. న్యూఢిల్లీనుండి ప్రత్యేక విమానంలో ఆయన యిక్కడకు వచ్చారు.

మధ్యపెట్టి మోసగించే మాటల మూట మనరాజ్యాంగ చట్టం

మన రాజ్యాంగ చట్టంలో ఆదరణలో పెట్టదగిన తక్కువని ఆదర్శాలూ, ఆశయాలూ చాలానే వున్నాయి, అయితే. వీటిని కాంగ్రెస్ నాయకులు ఆదరణలో పెట్టటంలేదు.

పైగా, ఆ సదాశయాలను ప్రజలను మోసగించేందుకు మాత్రమేవాడు వాడుతున్నారన్నదే పోయిననెలలో తాను కాలికట్‌లో యిచ్చిన ఉపన్యాస సారాంశమనీ. సభ్యులకు యింకా వివరాలుకావాలంటే. పూనాలోని గోఖలేసంస్థలో తానిచ్చిన ఉపన్యాసపాఠంలో లభ్యమవుతాయని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు. ఆ ప్రసంగపు అచ్చుప్రతులు దొరుకుతాయనికూడ ఆయన చెప్పారు.

భారత రాజ్యాంగ ప్రణాళిక మోసకారి మాటల మూటతప్ప మరేమీ కాదని మీరన్న మాట విజమేనా అని శాసనసభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ దేవస్సి కుట్టి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ నంబూద్రిపాద్ పై విధంగా చెప్పారు.

ముఖ్యమంత్రి పాకిస్తాన్, చైనాల రాజ్యాంగ చట్టాలను చదివారా? వాటిలో మోసపుమాటలేమీ వారికి కనిపించలేదా అని శ్రీ దేవస్సి కుట్టి ప్రశ్నించారు.

ఆ రాజ్యాంగ చట్టం పేరుతోవదలి ప్రమాణంచేగా సమర్పిస్తుంది దానిమోసపు మాటలు మాటలా వర్ధించటం మోసం కాదా అని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. యమ్. జార్జి అడిగిన ప్రశ్నకు జవాబుగా, రాజ్యాంగ చట్టంపై తన అభిప్రాయాల కోసం తన గోఖలే హాల్ ఉపన్యాస ముద్రిత పాఠాన్ని చూడమని శ్రీ నంబూద్రిపాద్ జవాబిచ్చారు.

'ప్రభుత్వం నిర్ణయించిన చెరకు ధర తక్కువే'

పార్లమెంటులో ఆహార మంత్రి ఒప్పుకోలు

న్యూఢిల్లీ, నవంబరు 26

ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్నా చెరకు ఉత్పత్తిదారులకు ఇంకా అదనంగా ముట్టాలని నేడు లోక్‌సభలో ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, రాజ్యసభలో శ్రీ ఎ. పి. పింథే ఒప్పుకున్నారు.

క్వింటాలుకు రు. 7.37 చెల్లించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించిందనీ. ఇంతకన్నా ఎక్కువగా చెల్లించడం ఫ్యాక్టరీలకు ఏమంత కష్టం కాదని శ్రీ జగ్‌జీవన్ రామ్ చెప్పారు.

లోక్‌సభ,రాజ్యసభల్లో ప్రభుత్వం అవలంబిస్తున్న తక్కెడ విధానం తీవ్ర విమర్శలకు గురి అయింది

చెరకు ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధరలు చెల్లించే విధంగా చూడాలని సభ్యులు డిమాండ్ చేశారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరను చెల్లించనందువల్ల ఉత్పత్తిదారులు చెరకు సరఫరా చేయడం లేదనీ అందువల్ల మిల్లులు మూతపడి వున్నాయని శ్రీ ఎస్. ఎస్. కొఠారీ సభ దృష్టికి తెచ్చారు.

పక్కెర పై పాడికరంబ్రోలు విధింపు చెరకు ఉత్పత్తిదారుల ప్రయోజన నిమిత్తమే నని శ్రీ పింథే జవాబు చెప్పారు. క్వింటాలు చెరకు ధర కనీసం రు 10 నిర్ణయించాలని సభ్యులు డిమాండ్ చేశారు.

ఉత్తర భారత్‌లో ఈ సంక్షోభం జాతీయకమైనదేనని మిల్లు యజమానులు. చెరకు ఉత్పత్తిదారుల మధ్య సంప్రదింపులుజరుగుతున్నాయనీ, త్వరలో వివాదం పరిష్కారం అవుతుందని శ్రీ పింథే తెలిపారు.

పారిశ్రామిక వివాద సవరణ బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 26

1967 పారిశ్రామిక వివాద సవరణబిల్లును నేడు రాజ్యసభ ఆమోదించింది.

ఈ బిల్లుప్రకారం ఖనిజాల కొరతవల్ల మూతపడ్డ గని కార్మికులకు ఫ్యాక్టరీ కార్మికులకు పూర్తి పరిహారం చెల్లించవలసి వుంటుంది.

కార్మికుల యిబ్బందులను తొలగించేందుకు సమగ్రమైన శాసనాన్ని తీసుకురావాలని సభ్యులు ఈ బిల్లుకు సవరణ తెచ్చిన సందర్భంలో మంత్రికి సూచించారు.

ఫ్యాక్టరీ మూతపడ్డ తరువాత పరిహారం కొరకు కార్మికుడు కొన్ని సంవత్సరాలు వేచి యుండవలసివస్తున్నదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎం. వి. భద్రం అన్నారు.



సుఖదాయకమైన ప్రయాణము

అట్లాస్ సైకిలుతో ఎప్పుడూ సుఖదాయకమైన ప్రయాణమే; దానిని తయారు చేయటలో మూపె పనితనము మరియు నాణ్యతే దీనికి కారణము



అట్లాస్

నేటి మేటి బైసికిల్

ది అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, సోనేపట్ (ఢిల్లీ వద్ద)

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

గుంటూరు స్టేషన్‌తో రైల్‌హెడ్ (సర్వింగ్ స్టేషన్) గాగల అపుట్ ఏజన్సీ చిలకలూరిపేటలో పనిచేయుటకు నిర్ణీతఫారములలో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వస్తువులతోను మరియు పార్సిల్స్ ట్రాఫిక్‌తోను, లోపలకు మరియు బయటకు రెంటికి పనిచేయుటకు అపుట్ ఏజన్సీ రైల్వేవారిచే చెప్పబడిన షైములలో తెరచి ఉంచబడును.

టెండరు ఫారములకొరకు (ట్రాన్స్‌ఫర్ చేయబడనివి) డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) దక్షిణ మధ్య రై

తెల్లమచ్చలకు ఉచిత చికిత్స

అనేక సంవత్సరాల పరిశోధనా ఫలితంగా తెల్లమచ్చలకు దివ్యౌషధాన్ని కనిపెట్టాం. వాడిన 3 రోజులకే గుణం కనిపించి అతి త్వరలో తెల్ల మచ్చలు పూర్తిగా మాసిపోగలవు. ఒక సీసా వాడి దాని గుణాన్ని మీరే పరీక్షించవచ్చు. వేలాది ప్రజలు రోగ విముక్తి పొందారు. ప్రచారంకోసం ఒకసీసా ఉచితం ఇవ్వగలం వెంటనే వ్రాయండి నకిలీలను చూసి మోసపోకండి.

ROUND BHAWAN (8)
(Po.) KATRISARAI (Gaya)

పాలసీ పోయినది

లైఫ్ యిన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
(లైఫ్ యిన్స్యూరెన్సు కార్పొరేషన్ అక్టు 1956 ప్రకారం స్థాపింపబడినది.)

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, శ్రీ నలాది వీరరాఘవులు జీవితంపై యూనిటు ఓరియంటల్ లైఫ్ యిన్స్యూరెన్సు కంపెనీ వారిచే జారీచేయబడిన 1616703 నెంబరు పాలసీపోయినది ఈ తేదీనుంచి ఒక నెల దినములు లోపల ఏ విధమయిన లక్షణాలు తెలియజేయని యెడల డూప్లికేటు పాలసీ యివ్వబడుతుంది.

(సం) యం. రామారావు
డివిజనల్ మేనేజరు
మచిలిపట్నం 26-11-68

ఆంధ్రజట్టు విజయం

జూనియర్ ఫుట్‌బాల్ పోటీలో

జబల్పూరు, నవంబరు 26

నేడిక్కడ జరిగిన జూనియర్ జాతీయ ఫుట్‌బాల్ పోటీలో దక్షిణ మండల విజేతలైన ఆంధ్రప్రదేశ్ జట్టు 2-0 గోల్సుతో మహారాష్ట్ర జట్టును ఓడించింది.

ఆట మొదటి సగ భాగంలోనే ఈ రెండు గోలులను లెఫ్ట్- ఇన్‌సైడ్ మహ్మద్ అక్బర్, లెఫ్ట్-అవుట్ సైడ్ రామమోహన్‌లు చేశారు.

ఆంధ్రప్రదేశ్ జట్టు ఇప్పటికి 3 పాయింట్లు సంపాదించి అధిక్యతతో వున్నది. మహారాష్ట్రకు ఇప్పటివరకు రెండు పాయింట్లు లభించాయి.

సెమీ ఫైనల్సుకు ఉస్మానియా చేరిక

జబల్పూరు, నవంబరు 26

ఇక్కడ జరిగిన అంతర్ విశ్వవిద్యాలయ కబడ్డీ పోటీలలో ఉస్మానియా జట్టు 48-22 పాయింట్లతో సర్దార్ పటేల్ జట్టును ఓడించి సెమీ ఫైనల్సుకు చేరుకున్నది.

సెమీ - ఫైనల్సుకు ఇంకా పూనా, కర్నాటక, ఇందోరు యూనివర్శిటీ జట్లుకూడ చేరుకున్నాయి.

పూనాజట్టు విజయం

ఇందోర్, నవంబరు 27

నేడిక్కడ జరిగిన సర్వీసు మండల అంతర్ యూనివర్శిటీ బాస్కెట్ బాల్ సెమీ-ఫైనల్సు పోటీలో పూనా జట్టు 43-40 పాయింట్లతో కేరళ జట్టును ఓడించింది.

నిన్న రాత్రి జరిగిన పోటీలో బొంబాయి జట్టు 60-55 పాయింట్లతో తోర్‌పూర్‌ను ఓడించింది.

దక్షిణ మండల స్త్రీల పోటీల వివరాలు ఈ క్రింద యిస్తున్నాం.

మద్రాసు 31-18 తో గుజరాత్‌ను, మైసూరు 13-9 తో కేరళను, ఉస్మానియా 20-13 తో పూనాను ఓడించాయి.

కాకినాడ టెన్నిస్ పోటీలు

కాకినాడ, నవంబరు 27

అదివారంనాడు ఇక్కడ జరిగిన టెన్నిస్ పోటీలలో ఈ క్రిందివారు గెలుపొందారు.

లిబరల్ అసోసియేషన్ 3-0 గేముల అధిక్యతతో ఆంధ్రప్రదేశ్ స్పెషల్‌పోలీసుక్లబ్‌ను ఓడించింది.

పోలీసు క్లబ్ 3-0 గేముల అధిక్యతతో ఇంజనీరింగ్ కాలేజీని ఓడించింది. రాస్మా పాలిటెన్ క్లబ్ 3-0 గేముల అధిక్యతతో రంగరాయ మెడికల్ కాలేజీని ఓడించింది.

నోబెల్ బహుమతి గ్రహీతకు నిరుద్యోగం

విచారణకు విద్యా మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, నవంబరు 27

ఇటీవల నోబెల్ బహుమతిపొందిన హరగోవింద ఖొరానాకు భారత ప్రభుత్వ సర్వీసులలో ఆయన సామర్థ్యానికి తగిన పదవి దొరకని విషయమై విచారణ జరిపించటానికి నేడు రాజ్యసభలో విద్యామంత్రి శ్రీ త్రిగుణసేన్ తిరస్కరించారు.

ఆ విధమైన విచారణ జరిపించటంవలన ఏ ప్రయోజనమూ సిద్ధించదు అని డాక్టర్ సేన్ అన్నారు.

డాక్టర్ ఖొరానాకు తగిన పదవి ఏదీ ఇవ్వబడలేదని సి. ఎస్. ఐ. ఆర్. మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హుసేన్ జహీర్ గావించిన ప్రకటనను మంత్రి చూశారా? అని శ్రీ వై. ఆదినారాయణరెడ్డి ప్రశ్నించారు.

డాక్టర్ ఖొరానా భారత్‌నుండి వెళ్ళటానికి కారణం డబ్బుకాదనీ భారత ప్రయోగశాలల్లో తగు సౌకర్యాలు లేకపోవటమేననీ మంత్రి చెప్పారు.

1962, 1964 లలో రెండుసార్లు డాక్టర్ ఖొరానాకు ఆయనకుతగినపదవులుఇవ్వటానికి ప్రయత్నాలు జరిగాయనీ. అయితే అయనే అందుకు తిరస్కరించారనీ మంత్రి చెప్పారు.

"ఖొరానా అమెరికా పౌరసత్వాన్ని అంగీకరించటానికే నిర్ణయించుకొన్నందుకు మనం నిరుత్సాహపడవద్దు. అతణ్ణి భారత మాత ఉత్తమపుత్రునిగానే పరిగణించటం జరుగుతుంది" అని మంత్రి అన్నారు.

1962 లో చండీఘర్ సంస్థలో బయోకెమిస్ట్రీ శాఖలో 2 వేల నుండి 2500 రూపాల స్కేలుతో పదవి ఇవ్వాలని నిర్ణయించబడిందనీ అయితే ఆయన అక్కడికి తరకు అమెరికాలో లభించే పరిశోధనాసౌకర్యాలు లభించవని చెప్పి తిరస్కరించారని మంత్రిచెప్పారు.

1964 లో జాతీయ బయోలాజికల్ లేబరేటరీ అధిపతి పదవి ఇవ్వాలని ప్రతిపాదించబడిందనీ అయిన సంవత్సరాని కొకమారు గాని సంవత్సరం విడిచి సంవత్సరంగాని భారత్‌కు వచ్చి, నాలుగు నుండి ఆరు వారాల పాటు భారత్‌లో ఉండాలని కోరామనీ, ఆయన భారత్‌లో పర్యటించటానికి అంగీకరించారు. గాని ఆ రెండవ ప్రతిపాదనను తిరస్కరించారనీ మంత్రి చెప్పారు.

ఆ సందర్భంగా డాక్టర్ ఖొరానా వ్రాసిన లేఖను మంత్రి ప్రస్తావించారు.

అందులో డాక్టర్ ఖొరానా తనబీఎతాశయం పరిశోధనాలయాలలో పరిశోధన జరపడమేననీ, కాని ఒక పరిపాలనాధికారాన్ని చేపట్టి నేనుచేయలేనని తాను భావిస్తున్నాననీ తెలియజేశారు.

డాక్టర్ మంగ్లాదేవి తల్వార్ ప్రశ్నకు సమాధానంగా 1946 నుండి డాక్టర్ ఖొరానా వైజ్ఞానిక శాస్త్ర జీవితాన్ని గురించి మంత్రి వివరించారు.

డాక్టర్ ఖొరానా అమెరికా పౌరసత్వం ఆమోదించినంతమాత్రాన భారత ప్రభుత్వం ఎందుకంతగా విచారిస్తున్నదో తన కాశ్చర్యం కల్గిస్తున్నదని శ్రీ అర్జున్ అరోరా అన్నారు.

శ్రీ అరోరా ప్రశ్నకు మంత్రి విచారాన్ని వ్యక్తపరుస్తూ డాక్టర్ ఖొరానా అమెరికా పౌరసత్వం అంగీకరించినందుకు మనం నిరుత్సాహపడకూడదు. ఎప్పటికీ ఆయన భారతమాత ఉత్తమ పుత్రునుగానే పరిగణింపబడతారు. అని చెప్పగా సభలో అందరూ హర్షధ్వానాలు చేశారు.

మేధావుల వలసలు

వర్ధమాన దేశాలనుండి ఇతర దేశాలకు జరుగుతున్న మేధావుల వలసలపై ఇటీవల జరాసజరిపిన సర్వేను ప్రస్తావిస్తూ శ్రీ బంకా బిహారీదాస్, అట్టి వాటిని నివారించేందుకు ప్రభుత్వం ఏ జాగ్రత్తలు తీసుకోవలసిందని అడిగారు.

ఈ విషయమై చేయబడిన సూచనలన్నింటినీ అమలు జరుపుతామని మంత్రి హామీ యిచ్చారు. ప్రసంగాలు చేసేందుకుగాను విదేశాలలో పరిశోధనలు జరుపుతున్న భారతీయులను ఆహ్వానించటం ఈ ప్రయత్నాలలో ఒకటని మంత్రి చెప్పారు.

భారతవ్యవసాయ పరిశోధనా కౌన్సిల్‌లో ఒక ఉద్యోగానికి డాక్టర్ ఖొరానా ప్రయత్నించగా ఆయన తిరస్కరింపబడినారన్న వార్తపై విచారణ జరిపించాల్సిందిగా శ్రీ ఎ. డి. మణి మంత్రిని కోరారు.

విదేశాలలో ఉంటున్న విజ్ఞాన వేత్తలంతా దేశభక్తి గల్గిన వారే అనటంలో తనకేమీ సందేహంలేదని మంత్రిఅన్నారు.

అయితే వారంతా దేశభక్తికోసమే బ్రతుకుతూ ఉండాలని దేశం ఆశించకూడదని వారి పరిశోధనలకు సౌకర్యాలను కూడా కల్గింప చేయాలనీ మంత్రి అన్నారు.

మంత్రి చాలా ప్రమాదకరమైన సిద్ధాంతాన్ని వాదిస్తున్నారని శ్రీ అర్జున్ అరోరా వ్యాఖ్యానించారు.

ఇదేమి ప్రమాదకరమైందికాదనీ, ఈ సమస్య పరిష్కారం భారతఆర్థిక అభివృద్ధిపై ఆధారపడి ఉంటుందనీ దానిమూలంగానే యువకుల పరిశోధన సౌకర్యాలు మరింత పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు.

శ్రీ అరోరా తిరిగి జాతీయతా విషయాన్ని ప్రస్తావించగా అమెరికాలో నోబెల్ బహుమతులు పొందిన 66 మందిలోను మూడోవంతు మంది ఆ దేశానికి చెందిన వారు కారని చెప్పారు.

శాస్త్రవేత్తలు ఏ దేశానికి చెందినవారా అన్నది సమస్యకాదు. అది అంతర్జాతీయ శాస్త్రీయ జగత్తు అని మంత్రి అన్నారు.

సిమెంటు కార్మికుల ఇంక్రిమెంటుపై ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబరు 25

సిమెంటు పరిశ్రమలోని ఏ కార్మికునికైనా ఏప్రిల్ 1వ తేదీకి ముందు ఇంక్రిమెంట్లన్నిటినీ అంగీకరించాలని నేటి ఉదయం కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జైకిషన్‌లాల్ హతీ అధ్యక్షతను సమావేశమైన యజమానులు, కార్మికుల ప్రతినిధులు ఒప్పందానికివచ్చారు.

1967 లో రెండవ కేంద్ర సిమెంటు వేతన సంఘం వేతనాల పరిమితిని సిఫార్సు చేసినా, దానిలో నిమిత్తం లేకుండా, పై ఒప్పందం మేరకు సుమారు 11000 మంది కార్మికులకు ఇంక్రిమెంట్లు లభిస్తాయి.

ఈ అవార్డును ఏ తేదీనుండి అమలు జరపాలనే అంశంపై ప్రతినిధులకు మధ్య ఒప్పందం కుదరలేదు.

వేతనసంఘ అవార్డును, 1968 ఫిబ్రవరి 13 న ప్రభుత్వం ఒక తీర్మానంలో ప్రకటించింది.

దౌత్య మర్యాదలు ఉల్లంఘించిన ఉపప్రధాని

భూపేష్‌గుప్తా విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 26

ప్రసంగ ట్యాంక్ అధ్యక్షుడు మెక్‌నమారాకు స్వాగతం చెప్పేందుకు వెళ్ళటం ద్వారా ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ దౌత్యమర్యాద పద్ధతులను ఉల్లంఘించారని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా విమర్శించారు. ఈ సందర్భంగా శ్రీ భూపేష్, మురార్జీల మధ్య కొంతసేపు ఘర్షణ జరిగింది.

శ్రీ మురార్జీదేశాయి తన వర్గాలను గట్టిగా సమర్థించుకున్నారు. మెక్‌నమారాకు స్వాగతం చెప్పేందుకు విమానాశ్రయానికి వెళ్ళినందువలన ఎటువంటి దౌత్య మర్యాదలను ఉల్లంఘించలేదన్న శ్రీదేశాయి అన్నారు.

మెక్‌నమారా కలకత్తాలో విద్లాను ఇతర పారిశ్రామిక వేత్తలను కలుసుకోవటాన్ని శ్రీ దేశాయి సమర్థించారు.

పారిశ్రామిక వేత్తలను కలుసుకునేందుకు అనువుగా మెక్‌నమారా దేశ పర్యటన ఏర్పాటు చేయబడిందని గుప్తా విమర్శించారు. విద్లాను కలుసుకునేందుకు మాత్రమే మెక్‌నమారా కలకత్తా పర్యటన ఏర్పాటు చేయబడిందని శ్రీగుప్తావిమర్శించారు. మెక్‌నమారా పర్యటనను శ్రీ దేశాయి పూర్తిగా సమర్థించారు.

ఆంధ్రా బ్యాంక్ మేనేజ్‌మెంటుచే 16 మంది ఉద్యోగుల తొలగింపు

ఉద్యోగుల యూనియన్‌ను విచ్ఛిన్నం చేసే కుయత్నాలు

హైదరాబాదు, నవంబరు 25

తమ న్యాయపూరితమైన డిమాండ్ల సాధనకై పోరాడుతున్న ఆంధ్రా బ్యాంకు ఉద్యోగుల యూనియన్‌ను విచ్ఛిన్నంగావించేందుకు ఉద్యోగులను భయపెట్టేందుకు మేనేజిమెంటు ఇటీవల 16 మంది ఉద్యోగులను పనుల నుండి తొలగించింది. వారిని తిరిగి పనుల్లోకి తీసుకోవాల్సిందిగా ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఆ విషయమై యూనియన్ ప్రతినిధి ఒకరు విశాలాంధ్ర విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పిన విషయాలను ఈ దిగువ ప్రకటిస్తున్నాం: (సం॥)

"గత 12సంవత్సరాలుగా ఆంధ్రాబ్యాంక్ మేనేజిమెంటు, ఉద్యోగుల యూనియన్లు తమ మధ్యగల అన్ని వివాదాలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకొంటున్నాయి.

గతంలో మేనేజిమెంటుకు యూనియన్‌కు నడుమ ఎన్నో ఒప్పందాలు జరిగాయి.

అయితే సామాజిక అజమాయిషీ అమలు జరపటం, మేనేజిమెంటును పునర్వ్యవస్థీకరించటంజరిగాక మేనేజిమెంటు పూర్వపు విధానాలకు స్వస్తి చెప్పినట్లు కన్పిస్తున్నది. సంప్రదింపులద్వారా పరిష్కార విధానాన్ని విరమించి ఉద్యోగులను 'లిటిగేషన్'లవైపుకు త్రోయటానికి మేనేజిమెంటు నిర్ణయించుకున్నట్లుగాతోస్తున్నది. ఈవిధానాల వల్ల ఉద్యోగులు తమ నిరసనను వ్యక్తపరచటమేగాక వాటిని ఎదుర్కొంటున్నారు.

1968 ఏప్రిల్‌లో ఉద్యోగుల యూనియన్ కొన్ని డిమాండ్లను మేనేజిమెంటుకు సమర్పించింది. మేనేజిమెంటు పైభరి మూలంగా చర్చలుజరగటంసాధ్యపడలేదు. తత్ఫలితంగా ఎన్నో ప్రధానమైన డిమాండ్లు చర్చింపడం, డిమాండ్లు సమర్పించి 7 నెలలైనా ఇప్పటికీ సాధ్యపడలేదు. చర్చలద్వారా డిమాండ్లు పరిష్కారం సాధ్యం కాకపోవడంవల్ల యూనియన్ ఆందోళన చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నవంబరు ఒకటవ తేదీనుండి యూనియన్ నిబంధనల మేరకే పని ఉద్యమాన్ని ప్రారంభించింది.

నవంబరు 7న మేనేజిమెంటు తిరిగి చర్చలు ప్రారంభించింది. అయితే తిరిగి 12వ తేదీన చర్చలు నిలిపివేసింది. మరొక రెండు రోజుల పాటు చర్చలు జరిపి మరల తిరిగి నిలిపివేసింది.

డిమాండ్లన్నిటిపైనా చర్చలు జరపటానికి మేనేజిమెంటు ఆమోదించినట్లయితే, ఆందోళనను ఉపసంహరించగలమని యూనియన్ తెలిపింది. ఏదో ఒక నిర్ణీత తేదీకి పరిష్కారం సాధించాలనే ఆశయంతోనే యూనియన్ ఈ విధంగా తెలిపింది.

సంధానంలో మేనేజిమెంటుకు యూనియన్‌కు అంగీకారం కుదరని విషయాలను అడ్జూడికేషన్‌కు పంపటానికి ఉద్యోగుల యూనియన్ ముందే అంగీకరిస్తేనే తిరిగి చర్చలు ప్రారంభిస్తామని మేనేజిమెంటు అన్నది.

ఇందుకు యూనియన్ అంగీకరించేట్లయితే సంప్రదింపుల స్థాయిలోనే వ్యవహారాలు విఫలమౌతాయనే దృష్టితోయూనియన్ ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. మేనేజిమెంటు ఈ విధమైన పైభరి అవలంబించడం వల్ల చర్చలు తిరిగి ప్రారంభించడం సాధ్యపడలేదు. ఉద్యోగులలో అసంతృప్తి ఏర్పడింది. హైదరాబాదులో ఆందోళన ఉధృతం గావించబడింది.

ఉద్యోగులను బెదిరించి, లొంగదీసుకోవాలని, ఈ విధంగా యూనియన్‌ను బలహీనపరచి నాశనం చేయాలనే ఉద్దేశంతో, మేనేజిమెంటు 12 మంది ఉద్యోగులను తప్పుడు ఆరోపణలతో తొలగించింది.

ఈ నెల 20, 21, 22 తేదీలలో హైదరాబాదు రీజనల్ లేబరు కమిషనర్ ఉద్యోగుల ప్రతినిధులతోను మేనేజిమెంటు తోను సంభాషణలు జరిపారు, సస్పెన్షన్లను తక్షణం ఉపసంహరించాలని ఆ సమావేశంలో ఉద్యోగులుడిమాండ్ చేశారుసంభాషణలతిరిగిప్రారంభమై కొనసాగేందుకు వీలుగా సాధారణ పరిస్థితి ఏర్పడేందుకు మేనేజిమెంటుసస్పెన్షన్ల ఉపసంహరణను అమలుజరిపితే, ఉద్యోగులు తామిప్పుడు జరుపుతున్న ఆందోళనను విరమిస్తారని ఉద్యోగుల ప్రతినిధులు తెలియపరిచారు. అయితే మేనేజిమెంటు ఈ ప్రతిపాదనను తిరస్కరించడమేగాక పైగా "సస్పెన్షన్‌లు ఉపసంహరించవ బడాలంటే ఉద్యోగులు బేషరతుగాఅపాలజీ(క్షమార్పణ) చెప్పుకోవాలని, ప్రతిపాదించింది. ఉద్యోగులపై పెట్టబడిన అరోపణలు నిజమైనవికావని అవద్దమైనవనీ ఉద్యోగుల అభిప్రాయమై నందున, వారు ఇందుకు అంగీకరించలేదు. అంతేకాక తమ చేయనితప్పు ప్రవర్తనకి ఏ ఉద్యోగి క్షమార్పణ చెప్పుకోవాలని కోరాబడకూడదు కూడా. ఇలా ఉండగా మేనేజిమెంటు మరి నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసింది. ఈవిధంగా ఇప్పటికి మొత్తం 16 మంది ఉద్యోగులు తొలగింపబడ్డారు.

భారత్ - పోలెండ్ దేశాల శాస్త్రీయ సహకార ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబరు 27

భారత్ - పోలెండ్‌ల మధ్య కుదిరిన విజ్ఞాన శాస్త్ర సహకార ఒప్పందంపై నేడు రెండు దేశాలు సంతకాలు చేశాయి.

కొన్ని రంగాలలో భారత్ - పోలెండ్‌లు ఒప్పందం ప్రకారం పరిశోధన ఫలితాలను, శాస్త్రజ్ఞులను మార్పిడి చేసుకుంటారు. రెండు సంవత్సరాలపాటు అమలులో వుండే యీ ఒప్పందంపై భారత విజ్ఞాన శాస్త్ర, పారిశ్రామిక రంగాల పరిశోధనాలయ డైరెక్టర్ జనరల్ డా॥ ఆత్మారాం, పోలెండ్ ఆర్థిక మంత్రి కె. ఒల్‌జెవిస్కీలు సంతకం చేశారు.

రెండు దేశాలమధ్య విజ్ఞానశాస్త్ర రంగంలో మరింత సహకారాన్ని అందచేసుకునేందుకు ఈ ఒప్పందం ఉపకరిస్తుంది. భవిష్యత్‌లో రెండు దేశాలు విజ్ఞాన శాస్త్రంలోనే కాక సాంకేతిక శాస్త్రంలో కూడ సహకారాన్ని అందచేసుకోవచ్చునని సంతకాలు అయిన తరువాత వారు తెలియచేశారు.

పోలెండ్‌సాధించిన పరిశోధన ఫలితాలను భారతదేశంకొన్నిరంగాలలో ఉపయోగిస్తుంది. ఈ ఫలితాలను ముఖ్యంగా కొన్నిఎలక్ట్రోకెమికల్ పెయింటులు తయారుచేసేందుకు ముడి సరకులకు బదులుగా ఉపయోగించేందుకు ఉపయోగిస్తారు. ఈప్రాజెక్టులకు సంబంధించిన పరిజ్ఞానాన్ని అందచేసేందుకు ఇద్దరు పోలెండ్ శాస్త్రవేత్తలు భారత్‌కు వస్తారు.

పోలెండ్ విజ్ఞానశాస్త్ర అభివృద్ధిని అధ్యయనంచేసేందుకు డాక్టర్ఆత్మారాం త్వరలో పోలెండ్‌లో పర్యటిస్తారు. తమ దేశానికి రావలసిందిగా పోలెండు ఆర్థికశాఖ మంత్రి కె. ఒల్‌జెవిస్కీ ఆత్మారాంను ఆహ్వానించారు.

భారత్‌కు పోలెండ్ సల్ఫర్

న్యూఢిల్లీ, నవంబరు 26

పోలెండ్ భారత్‌కు 1 లక్ష 10 వేల టన్నుల సల్ఫర్‌ను 1969 లో సరఫరా చేస్తుంది. అనంతరం నాలుగేళ్ళలో 1 లక్ష 70 వేలకు పెంచుతుందని నేటిలోక్‌సభలో వాణిజ్యశాఖమంత్రి శ్రీ ఖురేషీ వ్రాతమూలంగా చెప్పారు

వేరుశనగ ధరపై ప్రభుత్వ విధానం: లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 26

వేరుశనగ ధరపరలవిషయమై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని నేడు లోక్‌సభలో అన్ని పక్షాల సభ్యులు విమర్శించారు.

ఉత్పత్తి దారుకు లాభకరమైన విధంగా ప్రభుత్వ విధానాన్ని మార్చాలని, సోయాచిక్కుడు నూనె దిగుమతిని నిల్చివేయాలని సభ్యులు డిమాండ్ చేశారు.

స్వల్పకాల చర్చ సందర్భంగా కాంగ్రెస్ పక్షసభ్యులు శ్రీ యస్. పి. సి. నాయుడు వేరుశనగ ఉత్పత్తి ధర పడిపోవటం విషయమై ప్రస్తావించారు. అన్ని పక్షాల సభ్యులు ప్రభుత్వ విధానాన్ని విమర్శించారు. సోయాచిక్కుడు, సన్ ఫ్లవర్ ఆయిల్‌ను దిగుమతి చేసుకోవటం ద్వారా దేశం ఏ విధంగా స్వయం సమృద్ధిని సాధిస్తుందని శ్రీనాయుడుప్రశ్నించారు. ప్రభుత్వం తన విధానాలను సమర్థించుకోక ఉత్పత్తి దారునికి సరయిన ధర గిట్టుబాటు అయ్యే విధంగా ప్రభుత్వం విధానాలను రూపొందించాలని అన్నారు.

దేశంలోని వేరుశనగ ఉత్పత్తులకు దెబ్బతగలకుండ వుండేవిధంగా ప్రభుత్వం సోయాచిక్కుడు నూనెను దిగుమతి చేసుకోవాలని, కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ సూచించారు. ఈ విషయమై ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి తగిన విధానాన్ని రూపొందించాలని అన్నారు.

ప్రభుత్వం చేపట్టబోవు విధానాల వలన పేదవారు మరింత పేదవారుగా, భాగ్యవంతులు మరింత భాగ్యవంతులుగా తయారవుతున్నారని యస్. యస్. పి. సభ్యులు శ్రీ యస్. యం. జోషి అన్నారు. ప్రభుత్వం తన విధానాలను పూర్తిగా మార్చుకోవాలని అన్నారు.



వి.ఐ. లెనిన్ సంక్షిప్త జీవితచరిత్ర

ప్రపంచం లెనిన్ మహాశయుణ్ణి శ్రామిక ప్రజల గురువుగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నిర్మాతగా, సోషలిస్టు విప్లవ సారథిగా, సోవియట్ రాజ్యస్థాపకుడుగా, మానవ కారుణ్యం తొణికిసలాడే నిరాడంబర జీవిగా గుర్తించింది. ఈ సంగ్రహ జీవితంలో ఆయన చేసినపని బోధించిన ఉపదేశాలూ, క్లుప్తంగా విడ్డూరించబడ్డాయి.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీకి చెందిన మార్క్సిస్టుస్టడీ, లెనినిజమ్ స్టడీస్ దీనిని తయారు చేసింది.

140 పేజీలు — వెల: రు. 0-80

పోస్టేజి అదనం — ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, (ఏలూరురోడ్) విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజార్, హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జనసంబంధశాఖ సమర్పించు

'మరాలే' బాలెట్‌నుంచి, USSR డ్యూయట్, 'గయానే' బాలెట్‌నుంచి, మరోభాగం, 'కొర్సాయిర్' బాలెట్‌నుంచి పాడ్‌డి మొదలగునవి....
దానపద నృత్యాలు: లాటెవియన్, ఉజుబెక్, కజక్, టుర్కుమెనియన్, అజర్‌బైజాన్, యుక్రేనియన్, టాటార్, మోల్డేవియన్, ఎవింక్, రష్యన్, అర్మేనియన్ (నృత్యాలు)
మరియు
సోవియట్ యూనియన్ "పూపిల్స్" డ్యాన్సెస్‌చే
డిగ్‌లర్ గజాలి, బయార్, వాల్టజ్‌లు

హైదరాబాద్ రవీంద్ర భారతిలో
1968 నవంబరు 27, 28 తేదీలలో

ప్రతిరోజు రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు

రేట్లు:— రు. 10/- రు. 5/- రు. 3/-

1968 నవంబరు 25 వ తేదీ నుండి
ప్రతిరోజు మధ్యాహ్నం 11 నుండి సాయంత్రం 5 వరకు అన్ని తరగతులకు రవీంద్ర భారతిలో అడ్వాన్సు బుకింగు కలదు.

బి. కె. రావు
సంచాలక్



బొమ్మల రథలు	—ఎన్. రాజ్లావ్	0-90
కానుక		0-50
మాయగుర్రం మేటిగుర్రం		0-50
కాకి తెల్లకొక్కల కాకి		0-45
కరిబొట్టే పరుగుల్లో	—ఎస్. వర్షాకి	0-50
మేక మూడు మేకపిల్లలు	—ఇవాన్ క్రిలాన్	0-25
మత్స్య మిత్రుని మంత్రపహిమ	—ఎమ్. బులాటోవ్	0-70
జీవిత కీచులు	—ఇ. వరూషిన్	0-65
నక్కా చుంచుపిల్లా	—వి. బియాన్కి	0-45
మాష, ఎలుగుబంటీ	..	0-35
గమ్మత్తు బొమ్మలు	—ఎ. లాప్షిన్	0-55
చిట్టి బంతులు	—ఎల్గెనియ్ వరూషిన్	0-45
ఏడురంగుల పువ్వు	—వలెంతీన్ కటాయేవ్	0-50

పోస్టేజి అదనం — ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరురోడ్, విజయవాడ-2.
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజార్, హైదరాబాద్

ADMARK

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేమలపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర అర్టు ప్రింటర్స్, విజయవాడ-1.